


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 295 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 1 జూలై 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :295 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 1 JULY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur



# అమెరికాలో సిలికాన్ వ్యాలీకి దీటుగా అమరావతిలో క్వాంటం వ్యాలీ

- అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం
- 2026 జనవరి 1 నాటికి ప్రారంభించాలని లక్ష్యం
- ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజాలతో భాగస్వామ్యం
- హైటెక్ సిటీ తరహాలో అమరావతిని టెక్నాలజీ హబ్‌గా మార్చే ప్రణాళిక
- ఆగస్టు 15 నుంచి 100% పౌరసేవలు వాట్సప్ ద్వారా అందించేందుకు ఏర్పాట్లు
- క్వాంటం వ్యాలీ బాధ్యతలను మంత్రి నారా లోకేశ్‌కు అప్పగించిన ముఖ్యమంత్రి



పెన్ పవర్ డెస్క్:అమెరికాలోని సిలికాన్ వ్యాలీకి దీటుగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో 'క్వాంటం వ్యాలీ'ని ఏర్పాటు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. దీనిని 2026 జనవరి 1 నాటికి ప్రారంభించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యంతో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. విజయవాడలో సోమవారం నిర్వహించిన 'అమరావతి క్వాంటం వ్యాలీ' జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన ప్రముఖ బహుళ జాతి సంస్థల ప్రతినిధులతో పాటు కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ టెక్నాలజీకి కేంద్రంగా మార్చాలనే సంకల్పం తో పనిచేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

**హైటెక్ సిటీ స్ఫూర్తితో ముందుకు**

ఈ సందర్భంగా తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి అనుభవాలను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "నేను తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు ఐటీ పరిశ్రమ ప్రాముఖ్యతను గుర్తించి మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో చర్చించాను. పీపీపీ పద్ధతిలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని నిర్మించాలని ఎల్ అండ్ టీని కోరాను. ఆ స్ఫూర్తితోనే ఇప్పుడు అమరావతిని అధునాతన సాంకేతిక కేంద్రంగా తీర్చిది ద్దుతాం. భవిష్యత్తులో భారత్ అతిపెద్ద ఐటీ హబ్‌గా మారుతుందని నేను అప్పుడే చెప్పాను" అని వివరించారు.

**పాలన, వ్యవసాయంలో క్వాంటం టెక్నాలజీ**

క్వాంటం కంప్యూటింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను ముఖ్యమంత్రి వివరిస్తూ, ఇది కేవలం ఒక కంప్యూటర్‌ను తీసుకురావడమే కాదని, దాని ద్వారా పూర్తిస్థాయి ఎకోసిస్టమ్‌ను నిర్మిస్తామని అన్నారు. "వ్యవసాయంలో నేల తేమ, ఎరువుల వాడకం వంటి అంశాలను పర్యవేక్షించడానికి, ప్రభుత్వ సేవలను వేగంగా ప్రజలకు అందించడానికి క్వాంటం టెక్నాలజీ ఎంతో అవసరం. ఇప్పటికే ఏపీలో వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం.

వివరాలు 2లో..

## అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా మారుస్తాం

- అమరావతి క్వాంటమ్ వ్యాలీ ద్వారా వచ్చే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- 50కి పైగా యూనికార్న్‌ల అభివృద్ధి
- చంద్రబాబు సాంకేతిక విప్లవంలో సెకండ్ చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ
- అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్‌షాప్ లో మంత్రి నారా లోకేశ్



పెన్ పవర్ డెస్క్:సీఎం చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కం ప్యూటింగ్ వ్యాలీ అని, ప్రజారాజధాని అమరావతిని దక్షిణాసి యాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హెూటల్ లో నిర్వహించిన అమరావతి క్యాంటమ్ వ్యాలీ వర్క్ షాప్ లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ వర్క్ షాప్ కు హాజరైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, విద్యారంగ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఇతర అధికారులకు స్వాగతం. అమరావతి వర్క్ షాప్-2025కు మిమ్మల్ని స్వాగతించడం గౌరవంగా భావిస్తున్నా. ఇవాళ ఈ సమావేశం దేశంలో అత్యుత్తమ క్వాంటమ్ మేధావుల సమావేశం మాత్రమే కాదు. దేశంలో ఓ కీలక మలుపు కానుంది. భవిష్యత్ లో రాబోయే సాంకేతిక విప్లవానికి సీఎం చంద్రబాబు నేతృత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నారనే సంకేతాన్ని ఇస్తోంది.

**అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తాం**

అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మార్చాలనేది మా లక్ష్యం.

వివరాలు 2లో..

## ఏపీకి కేంద్రం బిగ్ షాక్.. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరణ



పెన్ పవర్ డెస్క్: ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్ విషయం లో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇచ్చేందుకు నిరాకరించింది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని ఆంధ్రప్రదేశ్?కు తేల్చిచెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తిప్పిపంపింది.బనకచర్ల ప్రాజెక్ట్?కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది.

వివరాలు 2లో..

## కర్ణాటకకు కొత్త ముఖ్యమంత్రి?

### సీఎం మార్పుపై ఖర్గే కీలక వ్యాఖ్యలు

- వదంతులను ఖండించకుండా.. నిర్ణయం అధిష్టానానిదేనన్న ఖర్గే
- త్వరలో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అవకాశమని ఎమ్మెల్యేల ప్రకటనలు
- త్వరలో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులంటూ సంకేతాలు
- సుర్జేవాలా బెంగళూరు పర్యటనతో ఊపందుకున్న ఊహాగానాలు

వివరాలు 2లో..



## మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది

### జగన్, చంద్రబాబులపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు

- చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోదీకి దాసోహమయ్యారన్న షర్మిల
- కాంగ్రెస్ లోకి రావాలంటూ నేతలు, యువతకు సూచన
- రాహుల్ ప్రధాని అయితే విభజన హామీలు అమలవుతాయని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దాసోహమయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రాన్ని ప్రశ్నించే సత్తా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం ఈ జూన్ నెలలోనే 26 జిల్లాల్లో సుమారు 2,500 కిలోమీటర్లు పర్యటించానని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కినా, రాష్ట్రానికి

వివరాలు 2లో..

## నక్సలైట్లను చంపగలరేమో, నక్సలిజాన్ని అంతం చేయలేరు

- అమిత్ షా వ్యాఖ్యలకు సీపీఐ నారాయణ కౌంటర్
- నక్సలైట్లతో చర్చలుండవన్న అమిత్ షా వ్యాఖ్యలు
- అమిత్ షా వ్యాఖ్యలపై సీపీఐ నారాయణ తీవ్ర స్పందన

పెన్ పవర్ డెస్క్:నక్సలిజం నిర్మూలనపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారి తీశాయి. నిజామాబాద్ పర్యటనలో షా చేసిన ప్రకటనపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఘాటుగా స్పందించారు. నక్సలైట్లను చంపగలరేమో కానీ, నక్సలిజాన్ని మాత్రం అంతం చేయలేరని ఆయన అన్నారు.

వివరాలు 2లో..



## జేసీ ముండమోపి రాజకీయాలు చేస్తున్నాడు

- జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఎస్పీకి వైసీపీ నేతల ఫిర్యాదు
- కోర్టు అనుమతించినా తాడిపత్రిలోకి రానివ్వడం లేదని కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆవేదన
- వైసీపీ కార్యకర్తలను నరుకుతానంటూ జేసీ బెదిరిస్తున్నారని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:అనంతపురం జిల్లా తాడిపత్రిలో రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కింది. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆరోపణలు చేస్తూ జిల్లా ఎస్పీ జగదీష్‌కు ఈరోజు ఫిర్యాదు చేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ తదితరులు ఎస్పీ కార్యాలయానికి

వివరాలు 2లో..



## గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది

- గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి నారాయణ తీవ్ర విమర్శలు
- మున్సిపల్ శాఖకు చెందిన రూ.3 వేల కోట్లు పక్కదారి పట్టించారని ఆరోపణ
- రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని వ్యాఖ్య
- నెల్లూరులో కాలువల పూడికతీత పనులను పరిశీలించిన మంత్రి



పెన్ పవర్ డెస్క్:గత వైసీపీ ప్రభుత్వం మున్సిపల్ శాఖ కు చెందిన సుమారు రూ.3 వేల కోట్ల నిధులను పక్కదారి పట్టించిందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారా యణ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, రూ.10 లక్షల కోట్ల అప్పులను ప్రజలపై మోపిందని

వివరాలు 2లో..

## ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్..

### ఖరారు చేసిన అధిష్ఠానం

- ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు
- నేడు విజయవాడలో అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ
- ఎన్నికల పరిశీలకుడిగా కర్ణాటక ఎంపీ మోహన్

పెన్ పవర్ డెస్క్:ఏపీ బీజేపీ అధ్యక్ష పదవిపై నెలకొ న్న ఉ త్కంఠకు తెరపడింది. పార్టీ రాష్ట్ర నూతన సారథిగా మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీఎన్ మాధవ్ పేరును పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. దీంతో రాష్ట్ర



వివరాలు 2లో..

## మహాకూటమితో పొత్తుకు సిద్ధం

- బీహార్ ఎన్నికల్లో పొత్తులపై అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు
- బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమని వ్యాఖ్య
- బీహార్ ఓటర్ల జాబితాపై తీవ్ర అభ్యంతరం

పెన్ పవర్ డెస్క్:బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివర్లో జరగనున్న ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలతో కూడిన మహాకూటమితో పొత్తు కోసం చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు.



వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## మారిన చంద్రబాబు వ్యూహం..
# అందుకే 2029

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టార్గెట్ సవరించుకున్నారా? అన్న చర్చ జరుగుతోంది. విజన్ 2047 పేరుతో 25 ఏళ్ల సుదీర్ఘ లక్ష్యాన్ని నిర్దేశించుకున్న చంద్రబాబు.. ఇప్పుడు 2029 టార్గెట్ తోనే పనిచేస్తున్నారని అంటున్నారు. ఆదివారం నిర్వహించిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీల సమావేశంలో చంద్రబాబు 2029 లక్ష్యంతోనే పనిచేస్తున్నట్లు వెల్లడించారు. సాధారణంగా 25, 30 ఏళ్లు తానే సీఎం అన్నట్లు మాట్లాడే చంద్రబాబు ఇప్పుడు ఈ ఐదేళ్ల తోపాటు మరో ఐదేళ్లు చాలు అన్నట్లుగా ప్రకటన చేయడం ఆసక్తికరంగా మారింది.టార్గెట్ 2029 అన్నట్లే తన నిర్ణయాలు ఉంటాయని ఆదివారం నాటి సమావేశంలో చంద్రబాబు ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాత్రం తమ ప్రభుత్వం మరో 25 ఏళ్లు ఉండాలని కోరుకుంటున్నారు. తమ పొత్తును ఎవరూ విచ్ఛిన్నం చేయలేరని చెబుతున్నారు. కానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం మరో ఐదేళ్లు అధికారంలో ఉంటే చాలు అన్నట్లు మాట్లాడటమే అందరినీ ఆలోచనలకు గురిచేస్తోంది. ఎప్పుడూ సుదీర్ఘ లక్ష్యాలు నిర్దేశించుకుని మాట్లాడే చంద్రబాబేనా? ఇలా మాట్లాడుతుంది అన్న సందేహం వ్యక్తం చేస్తున్నారు.

అయితే చంద్రబాబు తన టార్గెట్ సవరించుకోడానికి చాలా కారణాలు ఉన్నాయని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విజన్ 2020 పేరుతో పనిచేసిన చంద్రబాబు ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 నిర్దేశించుకున్నారు. అయితే ఆయన వయసు దృష్ట్యా 25 ఏళ్లు లక్ష్యంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. 75 ఏళ్ల వయసులో చంద్రబాబు 25 ఏళ్లు ప్రణాళిక పెట్టుకోవడంపై మాజీ సీఎం జగన్ పలుమార్లు బహిరంగంగా విమర్శలు గుప్పించారు. అయితే తనను వరుసగా రెండోసారి ముఖ్యమంత్రిగా కొనసాగించకపోవడం వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతోందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడుతున్నారు. మంత్రి నారా లోకేశ్ సైతం పలుమార్లు ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే స్థిరమైన అభివృద్ధి సాధించకవచ్చని పిలుపునిస్తున్నారు.

మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి వైసీపీ నేతల అరెస్టు పర్వం కొనసాగుతోంది. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అదుపు చేసేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. మరోవైపు తాము 2029లో అధికారంలోకి వస్తే 'రప్పా.. రప్పా..' అంటూ వైసీపీ కార్యకర్తలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా తన వ్యూహాన్ని మార్చుకున్నారని అంటున్నారు. సుదీర్ఘ ప్రణాళికతో 20, 30 ఏళ్లు అధికారం అంటే ఉపయోగం లేదని భావిస్తున్న చంద్రబాబు ముందుగా ఐదేళ్లు.. తర్వాత మరో ఐదేళ్లు అన్న నినాదాన్ని తలకెత్తుకున్నట్లు చెబుతున్నారు.

ప్రస్తుతం ఐదేళ్ల పాలనలో ఏడాది పూర్తయిందని, ఇంకా నాలుగేళ్లలో ఇచ్చిన హామీలు నెరవేర్చి ఎన్నికలకు వెళ్లాలని చంద్రబాబు భావిస్తున్నారని చెబుతున్నారు. దీంతో 2029 ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలన్న టార్గెట్ పెట్టుకుని పనిచేస్తున్నారని చెబుతున్నారు. తాను ఒక్కడే కాకుండా, ఎమ్మెల్యేలు, ఎంపీలు అంతా కలిసికట్టుగా పనిచేస్తేనే అధికారం వస్తుందని అంటున్న చంద్రబాబు.. తన దారిలో అడ్డుగా నిలిచే ఎమ్మెల్యేలను వదులుకుంటానని ఘాటు వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశమవుతోంది. వచ్చే ఎన్నికల్లో గెలిస్తేనే కుమారుడు లోకేశ్ కి అధికార బదిలీ చేయడం సాధ్యమవుతుందన్న ఆలోచన కూడా ఇందులో ప్రధానమంటున్నారు. దీంతో చంద్రబాబు విజన్ 2047కి ముందు టార్గెట్-2029 నిర్దేశించుకున్నట్లు వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.ద

## ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్..

- మొదటి పేజీ తరువాయి

బీజేపీలో నాయకత్వ మార్పు ఖాయమైంది.అధ్యక్ష ఎన్నికల ప్రక్రియను మంగళ వారం విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అధికారికంగా నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు కర్ణాటకకు చెందిన ఎంపీ మోహన్‌ను ఎన్నికల పరిశీలకుడిగా నియమించారు. ఇందులో భాగంగా పీవీఎన్ మాధవ్ ఈ రోజు మధ్యాహ్నం 2 గంటల తర్వాత తన నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు.

పీవీఎన్ మాధవ్‌కు పార్టీలో, అనుబంధ సంస్థల్లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో ఆయన శాసన మండలి సభ్యుడిగా (ఎమ్మెల్సీ) సేవలందించడమే కాకుండా, మండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థి దశ నుంచే ఆర్‌ఎస్‌ఎస్‌లో చురుకుగా పనిచేసిన ఆయన, భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం)లో కూడా పనిచేశారు.మాధవ్ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చారు. ఆయన తండ్రి, దివంగత నేత చలపతిరావు బీజేపీలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందారు. చలపతిరావు కూడా గతంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా పనిచేశారు. తండ్రి వారసత్వాన్ని అందిపుచ్చుకుని, పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ పీవీఎన్ మాధవ్ ఇప్పుడు రాష్ట్ర అధ్యక్ష పదవిని చేపట్టబోతున్నారు.

## మహాకూటమితో పొత్తుకు సిద్ధం

- మొదటి పేజీ తరువాయి

బీహార్ రాష్ట్ర ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమామ్ నేతృత్వంలో ఎన్నికల ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఒవైసీ తెలిపారు. బీజేపీ, ఎన్డీఏలను కట్టడి చేసేందుకు మహాకూటమితో కలిసి పనిచేయాలని భావిస్తున్నామన్నారు. ముఖ్యంగా తమ పార్టీకి క్రియాశీల కార్యకర్తల బలం అధికంగా ఉన్న సీమాంచల్ ప్రాంతంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు వివరించారు. గతంలో కూడా ఎన్డీఏను నిలువరించడానికి తీవ్రంగా ప్రయత్నించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

అయితే, పొత్తుల విషయంలో మహాకూటమి పార్టీలు ముందుకు రాని పక్షంలో తమ ప్రణాళిక భిన్నంగా ఉంటుందని ఒవైసీ తేల్చిచెప్పారు. పొత్తులు కుదరకపోతే, బీహార్‌లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మజ్లిస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ఇదే సమయంలో, బీహార్‌లో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' పేరుతో చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిబంధనల వల్ల వేలాది మంది నిరుపేదలు ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. ముఖ్యంగా సీమాంచల్ వంటి ప్రాంతాల్లో వరదల కారణంగా సర్వం కోల్పోయి అనేక కుటుంబాలు వలస వెళ్తుంటాయని అన్నారు. అలాంటి నిరుపేదలను ఓటరుగా నమోదు కావడానికి బర్త్ సర్టిఫికెట్, నివాస ధ్రువపత్రంతో పాటు తల్లిదండ్రుల నివాస పత్రాలు కూడా చూపాలని అడగడం సరికాదని ఆయన అన్నారు. ఈ కఠిన నిబంధనల వల్ల పేదలు తమ ఓటు హక్కుకు దూరమవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తాం

- మొదటి పేజీ తరువాయి

ఇక్కడ ఆలోచనలు ఆవిష్కరణలుగా, ఆవిష్కరణలు పరిశ్రమలుగా మారేలా ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఇది ఒకరోజు కార్యక్రమం కాదు. ఇది దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఉద్యమం. ఇందుకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా నిలవబోతోంది. క్యూబిట్ ఆర్కిటెక్చర్ నుంచి క్రయో ఎలక్ట్రానిక్స్ వరకు, ఆల్గోరిథం అభివృద్ధి నుంచి అంతర్జాతీయ క్వాంటమ్ ప్రమాణాల వరకు మేం పూర్తిస్థాయిలో క్వాంటమ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తాం. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన 156 క్యూబిట్లను కలిగిన ఐబీఎం క్యాంటమ్ సిస్టమ్-2 త్వరలోనే అమరావతిలో అందుబాటులోకి రానుంది. ఇది చాలా గర్వించదగ్గ విషయం.

ఆసియాలో మొట్టమొదటి క్వాంటమ్ ప్రమాణాల టెస్ట్‌బెడ్‌ను ఎన్పీఎల్, ఐఈఈఈ, సీయాక్, ఏడబ్ల్యూఎస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఐబీఎం, టీసీఎస్, హెచ్ సీఎల్, టెక్ మహీంద్ర వంటి అగ్రగామి సంస్థల సహకారంతో క్యాంటమ్ స్టారప్ ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. ఈ కార్యాచరణకు వ్యూహాత్మక దూరదృష్టి ఉంది. ఇది ప్రధాని మోదీ ప్రకటించిన జాతీయ క్వాంటమ్ మిషన్ కు అనుసంధానంగా, గ్లోబల్ భాగస్వామ్యాలతో నిర్మించడం జరుగుతుంది. ఐఐటీలు, ఐఐఎస్, టోక్యో యూనివర్సిటీల సహకారం తీసుకోవడం జరుగుతుంది.

### చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ

సీఎం చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ. చంద్రబాబు మొదటి చాప్టర్ ఐటీ అన్నప్పుడు నేను ఏడో తరగతి చదువుతున్నాను. దక్షిణాసియా క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి చెందుతుంది. సాఫ్ట్ వేర్ రంగానికి సిలికాన్ వ్యాలీగా అమరావతి క్యాంటమ్ వ్యాలీ అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ సాధనకు అనుగుణంగా పనిచేస్తూ ప్రపంచపటంలో అమరావతి క్యాంటమ్ కు చోటు దక్కేలా కృషిచేద్దాం.

### ఏపీ బ్రెయిన్ క్యాపిటల్ గా మారుతుంది

సీఎం చంద్రబాబు లాంటి నాయకుడు ఉండటం మన అదృష్టం. విజన్ అంటే ఇప్పుడు వెలాసిటీ, ఇన్నోవేషన్. గ్లోబల్ రేస్ లో చేరడం కాదు.. మనమే దారి చూపాలి. ఫలితంగా ఏపీ బ్రెయిన్ క్యాపిటల్ గా మారుతుంది. క్వాంటమ్ సైన్స్ ను ఇంజనీరింగ్ లోనూ భాగం చేస్తున్నాం. అమరావతిని క్యాంటమ్ టెక్నాలజీలకు కేంద్రంగా మారుస్తాం. ఇన్నోవేటివ్, స్టార్టప్ లకు ఈ క్యాంటమ్ వ్యాలీ పార్క్ ఓ లాంచ్ ప్యాడ్ అవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సందీప్ పటేల్, ఐబీఎం క్వాంటమ్ అడాప్షన్ వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రోడర్, టీసీఎస్ టెక్నాలజీ, స్టాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ ప్రెసిడెంట్ వి.రాజన్న, ఎల్ అండ్ టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, అడ్వైజర్ ఎంవీ సతీశ్, ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కే మధుమూర్తి, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోఠి, తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకకు కొత్త ముఖ్యమంత్రి?

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందంటూ కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు మరింత ఊతమిచ్చాయి. ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలను ఆయన ఖండించకపోవడం గమనార్హం. ఈ వ్యవహారానికి సంబంధించిన తుది నిర్ణయం పార్టీ అధిష్టానం చేతుల్లో ఉంటుందని స్పష్టం చేసి, ఉత్కంఠను మరింత పెంచారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య స్థానంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రానున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా బెంగళూరు పర్యటన ఈ చర్చకు మరింత ఆజ్యం పోసింది. ఈ నేపథ్యంలో, సోమవారం విలేకరులు అడిగిన ప్రశ్నకు ఖర్గే సమాధానమిస్తూ, "అక్టోబర్‌లో కర్ణాటక ముఖ్యమంత్రిని మారుస్తారని అంటున్నారు కదా?" అని అడగగా, "అది అధిష్టానం పరిధిలోని అంశం. అధిష్టానంలో ఏం జరుగుతుందో ఇక్కడ ఎవరూ చెప్పలేరు. ఈ విషయాన్ని అధిష్టానానికే వదిలేశాం, తదుపరి చర్యలు తీసుకునే అధికారం వారికే ఉంది. ఎవరూ అనవసరంగా సమస్యలు సృష్టించకూడదు" అని ఖర్గే వ్యాఖ్యానించారు.మరోవైపు, డీకే శివకుమార్ వర్గానికి చెందిన నేతలు నాయకత్వ మార్పుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.ఏ. ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, "వచ్చే రెండు, మూడు నెలల్లో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రావొచ్చు" అని అన్నారు. పార్టీ గెలుపు కోసం శివకుమార్ పడిన శ్రమ, ఆయన వ్యూహాలు అందరికీ తెలుసని, సరైన సమయంలో అధిష్టానం ఆయనకు అవకాశం ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ తర్వాత రాష్ట్రంలో రాజకీయపరమైన కీలక మార్పులు ఉంటాయని కొందరు నేతలు చెబుతున్నారని, దాని గురించే తాను మాట్లాడుతున్నానని ఆయన స్పష్టం చేశారు.ఇదే తరహాలో రాష్ట్ర సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న కూడా ఇటీవల మాట్లాడుతూ, సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో కీలక

మార్పులు ఉంటాయని సంకేతాలిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కలిసి ప్రభుత్వ ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నారని, తదుపరి నిర్ణయం కూడా వారే తీసుకుంటారని ఎమ్మెల్యే హుస్సేన్ గుర్తుచేశారు. 2023 మే నెలలో కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఘన విజయం సాధించినప్పుడు ముఖ్యమంత్రి పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఆ సమయంలో, అధిష్టానం ఇరువురి మధ్య రాజీ కుదిర్చి, సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా, శివకుమార్‌ను ఉప ముఖ్యమంత్రిగా నియమించింది. రెండున్నరేళ్ల తర్వాత శివకుమార్‌కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చేలా వీరి మధ్య 'రొటేషనల్ సీఎం' ఒప్పందం జరిగిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, పార్టీ దీనిని అధికారికంగా ఎప్పుడూ ధృవీకరించలేదు. తాజా పరిణామాలతో ఈ ఒప్పందం అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ఖర్గే వ్యాఖ్యలతో ఇప్పుడు అందరి దృష్టి కాంగ్రెస్ అధిష్టానం తీసుకోబోయే నిర్ణయంపై కేంద్రీకృతమై ఉంది.

## నక్సలైట్లను చంపగలరేమో, నక్సలిజాన్ని అంతం చేయలేరు

- మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఈరోజు ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు.వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తామని అమిత్ షా చెప్పడం హాస్యాస్పదంగా ఉందని నారాయణ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ విధానాలు మారనంత వరకు ఇలాంటి సమస్యలు పరిష్కారం కావని ఆయన అభిప్రాయపడ్డారు. నక్సలైట్లతో చర్చలు జరపబోమని చెప్పడం కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నక్సలిజంపై కీలక వ్యాఖ్యలు చేశారు. నక్సలైట్లు తక్షణమే హింసను వీడి, ఆయుధాలు పక్కనపెట్టి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. వారు ఆయుధాలు వీడేంత వరకు వారితో ఎలాంటి చర్చలు ఉండవని తేల్చిచెప్పారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 10 వేల మంది నక్సలైట్లు లొంగిపోయారని ఆయన గుర్తుచేశారు. "గిరిజన బిడ్డలను, పోలీసులను నక్సలైట్లు చంపినప్పుడు వారి తరఫున ఎవరూ మాట్లాడలేదు. కానీ ఇప్పుడు మాత్రం చర్చల కోసం చాలా మంది ముందుకొస్తున్నారు" అని కొందరి వైఖరిని దుయ్యబట్టారు. అమిత్ షా చేసిన ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే సీపీఐ నారాయణ పైవిధంగా స్పందించారు.

## మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది

- మొదటి పేజీ తరువాయి

చెందిన ఏ ఒక్క నాయకుడు కూడా కేంద్రా న్ని నిలదీసే పరిస్థితిలో లేరని షర్మిల ఆరోపించారు. "కేంద్రంలో మోదీ అధికారం లో ఉండటానికి చంద్రబాబే కారణం. అయినా కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయన కేంద్రంపై కనీస ఒత్తిడి తీసుకురావడం లేదు. మరోవైపు, కేంద్రం మెడలు వంచుతామని చెప్పిన జగన్ చివరికి తన మెడనే మోదీ ముందు వంచారు" అని ఆమె ఎద్దేవా చేశారు. జగన్ ఇప్పటికీ మోదీని ఒక్క మాట అనకుండా, కేవలం చంద్రబాబును విమర్శిస్తూ దత్తపుత్రుడిలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.

పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41 మీటర్లకు కుదిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నా, రాష్ట్రం నుంచి ఒక్క ఎంపీ కూడా దానిపై మాట్లాడకపోవడం దారుణమని షర్మిల మండిపడ్డారు. రాజధాని అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇవ్వడమేంటని ఆమె ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపుతామన్న హామీపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదని గుర్తుచేశారు. విభజన హామీలు ఏవీ అమలు కాకపోయినా, చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోదీకి మద్దతు పలకడం విచారకరమన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మొదటి నుంచి బీజేపీని వ్యతిరేకించారని, కానీ జగన్ మాత్రం మోదీకి గులాంగిరీ చేశారని విమర్శించారు. రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని షర్మిల ధీమా వ్యక్తం చేశారు. "రాజకీయాలపై ఆసక్తి ఉండి, భవిష్యత్తులో ఎమ్మెల్యేలు కావాలనుకునే వారు, రాష్ట్రానికి సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్‌లోకి రావాలి. అందరం కలిసి పనిచేద్దాం" అని ఆమె పిలుపునిచ్చారు.

పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, వైఎస్ఆర్ వంటి నేతల త్యాగాలతో నిండిన కాంగ్రెస్ పార్టీతోనే దేశ, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే రాష్ట్ర విభజన హామీలు పూర్తిగా అమలవుతాయని పేర్కొంటూ, సోనియా, రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ తిరిగి బలపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది

- మొదటి పేజీ తరువాయి

ఆయన విమర్శించారు. సోమవారం నెల్లూరు నగరంలోని 45వ డివిజన్ పొగతోటలో కాలువ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు అనుభ వంతో రాష్ట్రంలో పరిస్థితులు మళ్లీ గాడిన పడుతున్నాయని అన్నారు. "గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లింది. రూ.పది లక్షల కోట్ల అప్పు రాష్ట్రానికి మిగిల్చి వెళ్లింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు అనుభవంతో పరిస్థితులు గాడిన పడుతున్నాయి. వైసీపీ ఆపేసిన అభివృద్ధి పనులన్నీ తిరిగి ప్రారంభిస్తున్నాం" అని ఆయన తెలిపారు.నెల్లూరు నగరంలో 6.7 కిలోమీటర్ల మేర ఉన్న కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభించామని, రాబోయే 15 రోజుల్లో ఈ పనులను పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ అధికారులను

ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.అలాగే

పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు సిద్ధం చేసిన వీఆర్ హైస్కూల్‌లో సోమవారం నుంచే తరగతులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి నారాయణ ప్రకటించారు. ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, రాష్ట్రాన్ని తిరిగి ప్రగతి పథంలో నిలుపుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### అమెరికాలో సిలికాన్ వ్యాలీకి దీటుగా
## అమరావతిలో క్వాంటం వ్యాలీ

- మొదటి పేజీ తరువాయి

ఆగస్టు 15 నాటికి వంద శాతం సేవలను వాట్సప్ ద్వారానే అందించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. సీసీ కెమెరాలు, సెన్సార్ల ద్వారా వచ్చే రియల్ టైమ్ డేటాను విశ్లేషించేందుకు ఈ టెక్నాలజీ కీలకం కానుందని చెప్పారు.

### స్టార్టప్‌లకు, పెట్టుబడులకు ఆహ్వానం

క్వాంటం టెక్నాలజీ రంగంలో స్టార్టప్‌లకు అపార అవకాశాలు ఉన్నాయని, ఆవిష్కరణలకు ఆకాశమే హద్దని చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి సహా ఐదు ప్రాంతాల్లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తున్నామని, యువత వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బహుళజాతి కంపెనీలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. "పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడానికి టెక్నాలజీయే సరైన మార్గం. హైదరాబాద్‌లో నిర్మించిన హైటెక్ సిటీ వల్లే నేడు తెలంగాణ ఆదాయంలో 75 శాతం అక్కడి నుంచే వస్తోంది. అమరావతి క్వాంటం వ్యాలీ కూడా దేశానికే మార్గదర్శకంగా నిలవాలి" అని ఆకాంక్షించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును విజయవంతం చేసే బాధ్యతను ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌కు అప్పగించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అనంతరం మంత్రి లోకేశ్‌తో కలిసి వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెక్నాలజీ స్టార్టప్‌ల స్టాళ్లను పరిశీలించారు.

## జేసీ ముండమోపి రాజకీయాలు చేస్తున్నాడు

- మొదటి పేజీ తరువాయి

వెళ్లి తమ ఫిర్యాదును అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ, హైకోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ పోలీసులు తనను తాడిపత్రి నియోజకవర్గంలోకి అడుగుపెట్టనీయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. "నన్ను తాడిపత్రి వెళ్లేందుకు హైకోర్టు అనుమతించింది. నాకు భద్రత కల్పించాలని రెండు నెలల క్రితమే ఉన్నత న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది. అయినా ఆ ఉత్తర్వులను అమలు చేయడం లేదు" అని ఆయన తెలిపారు. జేసీ ప్రభాకర్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, "వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను రపా.. రపా.. నరుకుతా" అంటూ బహిరంగంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని కేతిరెడ్డి ఆరోపించారు.తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాడిపత్రిలో శాంతియుత వాతావరణం ఉండేదని, ఇప్పుడు జేసీ ప్రభాకర్ రెడ్డి "ముండమోపి రాజకీయాలు" చేస్తూ హింసను ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. తన మద్దతుదారులపై దాడులు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని, కేవలం ఒక మున్సిపల్ ఛైర్మన్ చెబితే పోలీసులు నడుచుకోవడం సరికాదని అన్నారు. తనపై చేస్తున్న ఆరోపణలపై జేసీ ప్రభాకర్ రెడ్డితో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని ఆయన సవాల్ విసిరారు.వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ, కేతిరెడ్డి పెద్దారెడ్డిపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దారుణమని అన్నారు. హైకోర్టు ఆదేశాలు స్పష్టంగా ఉన్నా పోలీసులు వాటిని అమలు చేయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో" అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా తాడిపత్రిలో కూడా ఈ కార్యక్రమం చేపట్టాల్సి ఉందని తెలిపారు."తాడిపత్రిలో నియంత పాలన కొనసాగుతోంది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిపై ఏవైనా ఆంక్షలు ఉంటే లిఖితపూర్వకంగా ఇవ్వాలి. పార్టీ కార్యక్రమాల నిర్వహణ కోసం ఆయన్ను వెంటనే నియోజకవర్గంలోకి అనుమతించాలి" అని వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదుపై ఎస్పీ సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వైసీపీ నేతలు తెలిపారు.

## ఏపీకి కేంద్రం బిగ్ షాక్.. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు నిరాకరణ

- మొదటి పేజీ తరువాయి

సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటీ అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్?కు సూచించింది. కాగా, ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి చాలా ఫిర్యాదులు అందాయి. ఈ ప్రాజెక్టును మొదటి నుంచి తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. వెంటనే ఈ ప్రాజెక్టును ఆపాలని కేంద్రానికి ఫిర్యాదులు చేసింది. ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఏపీ పంపిన ప్రతిపాదనలను కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ పరిశీలించింది. బనకచర్ల ప్రాజెక్ట్?పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన కమిటీ.. అనుమతులు ఇవ్వడానికి తిరస్కరించింది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇవ్వాలంటే గోదావరి ట్రిబ్యూనల్ తీర్పు పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేసింది. ప్రాజెక్ట్ పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించడం తప్పనిసరని పేర్కొంది. బనకచర్ల ప్రాజెక్ట్ గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమంటూ అనేక ఫిర్యాదులు వచ్చాయని కమిటీ వెల్లడించింది.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు

# ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు సేవలు ప్రశంసనీయం



**గంగవరం, పెన్ పవర్ ,జూన్ 30:**
ద్వారపూడి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయుడుగా విశేష సేవలు అందించారని మండల విద్యాశాఖ అధికారి టి. మల్లేశ్వరరావు అన్నారు. నెల్లిపూడి ఎంపీ యూపీ స్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఆయన పదవీ విరమణ సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా వీడ్కోలు సభ జరిగింది.సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమకుమారి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి మల్లేశ్వరరావు, నెల్లిపూడి సర్పంచ్ పి. రమణమ్మ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు కె.ఎస్. ప్రభాకర్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుధా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెబ్బిలి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు దంపతులను ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, బంధువులు ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సినీ డైరెక్టర్ ద్వారపూడి సత్యం, యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు రఘుబాబు, రాంబాబు, జిల్లా నాయకులు వెంకన్నదొర, రాంబాబుదొర, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాడుపైన జీవితం-లక్ష్మీపురం ప్రజల

# రోడ్డు రహిత వేదన..

పెన్ పవర్ EXCLUSIVE ప్రత్యేకం





**వర్షాకాలం రాగానే వాగు దాటి సాహస యాత్ర..**
**రోడ్డు లేదు-బ్రిడ్జ్ లేదు-తాడు దాటితేనే ప్రాణాలతో బయటపడాలి..**
**అత్యవసర పరిస్థితుల్లోనూ అడుగుపెట్టలేని లక్ష్మీపురం..**
**ఎన్నిసార్లు చెప్పినా స్పందన లేని అధికారులు-గ్రామస్తుల ఆవేదన**
**నీళ్లమీద తాడు-జీవన మార్గమా?...ప్రశ్నిస్తోన్న లక్ష్మీపురం.**
**తాడుకి వేలాడుతున్న లక్ష్మీపురం ప్రజల భవిష్యత్తు...**

**దేవీపట్నం,పెన్ పవర్,జూన్30:**
వి.రామన్నపాలెం పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామ ప్రజలు రోడ్డు సౌకర్యం లేక దుర్భర జీవితం గడుపుతున్నారు.వర్షాకాలం రాగానే పరిస్థితులు మరింత విషమంగా మారుతున్నాయి.గ్రామం బయటకు వెళ్లాల్సిన ప్రతి ప్రయాణం ఒక సాహస యాత్రగా మారుతుంది.గ్రామానికి వెళ్లే మార్గంలో వాగు ఒకటి ఉన్నది.వర్షాకాలంలో ఈ వాగు పొంగిపొర్లడంతో దాన్ని దాటే మార్గమే ఉండక,గ్రామస్తులు తాడులు కట్టి దానిపై నుంచి జీవితాన్ని ప్రమాదానికి గురి చేస్తూ అటు ఇటు నది దాటుతున్నారు.గ్రామాలలో రోడ్లు లేని కారణంగా వృద్ధులు,ఎ౦ల్లలు, గర్భిణులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.అత్యవసర సమయాల్లో కూడా ఎవ్వరూ వచ్చేందుకు,వెళ్లేందుకు వీలుండడం లేదు. వాగుపై చిన్న బ్రిడ్జ్ నిర్మించి, గ్రామానికి కనీస రాకపోకల సౌలభ్యం కల్పించాలని గ్రామస్తులు పదే పదే అధికారులను కోరినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం తీవ్ర ఆవేదనకు దారి తీస్తోంది.








**గ్రామస్తుడు కోసు తమ్మన్న దొర మాట్లాడుతూ..**
ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా మాకు నీళ్లమీద తాడు మించిన దారి చూపలేదు. ప్రజాప్రతినిధులు ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చి హామీలు ఇచ్చి మాయం అవుతున్నారు అని వాపోతున్నారు.



**గ్రామస్తుడు కోసు వెంకన్న దొర మాట్లాడుతూ...**
ప్రమాదకర వాగు దాటడం వల్ల ఇప్పటికే పలువురు చిన్నపిల్లలు, వృద్ధులు జారి గాయాలపాలవడం జరిగినట్లు అన్నారు.గ్రామస్థుల విన్నపానికి అధికారులు స్పందించి, వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టి,వాగుపై బ్రిడ్జ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కోనసీమ కొబ్బరి దరహాసం

## అంబాజీపేట కేంద్రంగా కొబ్బరి మార్కెట్

## కోనసీమ కొబ్బరికి గరిష్ట స్థాయి గిరాకి

**అమలాపురం పెన్ పవర్ జిల్లా బ్యూరో ఇంచార్జ్ జూన్ 30:**
పండుగల సీజన్ శ్రావణమాసం ప్రారంభం కాకుండానే ఆషాడ మాసంలో కోనసీమ కొబ్బరికి మంచి గిరాకీ ఏర్పడి దరహాసం పలుకుతుంది. గరిష్ట స్థాయి లో కొబ్బరి ధర పలకడంతో కొబ్బరి కొనుగోలు ఊపొందుకున్నాయి. అంబాజీపేట కేంద్రంగా కొబ్బరి ఎగుమతులు రోజు వందలాది లారీలు ఎగుమతులు అవుతాయి. కోనసీమ నుండి ఢిల్లీ ,ముంబై, రాయపూర్, తెలంగాణ తదితర రాష్ట్రాలకు కొబ్బరి ఎగుమతులు అవుతాయి. గత ఏడాది అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు 1000 కొబ్బరికాయలకు 6000 నుండి పదివేల రూపాయల మధ్య దొర పలికింది. ఈ ఏడాది కొబ్బరి ధరలు గణనీయంగ పెరిగి 1000 కొబ్బరికాయలకు 10 వేల రూపాయలు నుండి 20వేల రూపాయల మధ్య మధ్య ధరలు కొనసాగుతున్నాయి.దీంతో కోనసీమ కొబ్బరి రైతుల్లో ఆనంద ఉత్సవాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దింపు తీసే



కార్మికులు దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, ఒరిస్సా తదితర ప్రాంతాల నుండి కొబ్బరికాయలు దింపే కార్మికులను దిగుమతి చేసుకొని కొబ్బరికాయలు తీసుకుంటున్నారు. కొబ్బరికాయ రేటు పెరగడంతో దింపు కార్మికులు కూడా తమ రేటు పెంచి వెయ్యి కొబ్బరికాయలకు 2000 నుండి 3 వేల రూపాయలు రైతులు వద్ద వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం కొత్త కొబ్బరి రకం క్వింటాల్లో 18 వేల రూపాయల నుండి 19 వేల రూపాయల మధ్య ధర లు కొనసాగుతున్నాయి.కురిడి కొబ్బరి పాతవి పదివేల రూపాయల నుండి 12 వేల రూపాయలు మధ్య ధరలు పలుకుతున్నాయి. గండేరా కొబ్బరి వెయ్యి



కాయలకు 27,500 పలుకుతుంది. గటకట కొబ్బరి వెయ్యి కాయలకు 25వేల 500 రూపాయలు ధరలు పలుకుతున్నాయి. నీటి కాయలు వెయ్యి కాయలకు 18000 రూపాయల ధర పలుకుతుంది. కొబ్బరికాయలు సైజు బాగుంటే మరో 2000 రూపాయలు పైపెచ్చు రైతుల వద్ద నుండి కొబ్బరి వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతుల ముఖాలలో ఆనందోత్సవాలు వెల్లివేరుస్తున్నాయి.

# నారాయణపురం రోడ్డులో తూరకి రంధ్రం

## ప్రమాదాల ముప్పు



**ఉంగుటూరు, పెన్ పవర్ జూన్ 30:**
నారాయణపురం రామాలయం నుంచి ఆర్ అండ్ బి రహదారికి వెళ్లే మార్గంలో సిమెంట్ తూర కూలిపోయి రంధ్రం ఏర్పడింది. బ్రిడ్జి పై రాకపోకలు నిలిచిన నేపథ్యంలో, చేబ్రోలు పోలీస్ స్టేషన్ మీదుగా భారీ వాహనాల రాకపోకలు కొనసాగుతుండటంతో తూర పగిలిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు.ఇక సోమవారం కురిసిన వర్షానికి రోడ్డుపై నీరు నిలిచిపోయి, పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. జారుడుగా మారిన తూరపై ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి గోతుల్లో పడిపోతూ గాయాలపాలవుతున్న సంఘటనలు నమోదవుతున్నాయి.స్థానికులు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తూర మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# గంజాయి రవాణా గుట్టు రట్టు

**180 కేజీలు స్వాధీనం.. ఇందుకూరుపేట వద్ద గంజాయి పట్టివేత..**
**అక్రమ గంజాయి రవాణా,ఇద్దరు అరెస్ట్..**
**ఆటోలో గంజాయి తరలింపు, ఎక్సైజ్ అధికారులు దాడి.**



**దేవీపట్నం,పెన్ పవర్,జూన్30:**
మండలంలోని ఇందుకూరుపేట గ్రామ సమీపంలో జరిగిన రూట్ వాచ్‌లో భారీగా గంజాయి పట్టుబడింది.ఆటోలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ శాఖ అదుపులోకి తీసుకుంది.వారిచేతుల్లో నుంచి 180 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.అలాగే గంజాయి రవాణా కోసం ఉపయోగించిన ఆటోను సీజ్ చేశారు.ఈ దాడులు మంగళగిరి ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన ఆదేశాల మేరకు నిర్వహించాయి.ప్రత్యేక టాస్క్ ఫోర్స్ అధికారులైన ఎస్‌టీఎఫ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ దేవదత్తు ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ త్రినాథ్,రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్,ఎస్ఐ పైడేశ్వరరావు కలిసి ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.ఈ ఘటనపై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఇందుకూరుపేట రోడ్డు చెరువుగా మారింది!

### డ్రైనేజీ లేని సిమెంట్ రోడ్డు.. ప్రజలకు తిప్పలు!

### వర్షం పడితే రోడ్డే చెరువు-అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల ఆగ్రహం..

### అక్రమ నిర్మాణాలతో మూసుకుపోయిన డ్రైనేజీలు..



**దేవీపట్నం,పెన్ పవర్,జూన్30:**
మండలంలోని ఇందుకూరుపేట మెయిన్ సెంటర్‌లో వర్షాలు పడితే అక్కడి పరిస్థితి చెరువును తలపిస్తుంది. సెంటర్‌లో నిర్మించిన సిమెంట్ రోడ్డు చక్కటి ప్లానింగ్ లేకుండా, అధికారుల పర్యవేక్షన లేకుండా కాంట్రాక్టర్ మర్చిపోయినట్టు నిర్మించడంతో ఈ దుస్థితి నెలకొంది. డ్రైనేజీ వ్యవస్థ లేకుండా వేసిన రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోతూ, మురుగు నీటి బురద మధ్యే పాదచారులు నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇండ్లు, షాపులు వద్ద నుండి వచ్చే నీరు వెళ్లే మార్గం లేకుండాపోవడంతో రోడ్డే నీటి నిల్వ ప్రాంతంగా మారిపోయింది.



ఎండ వెలుతురుతో ఆ నీరు ఆవిరయ్యేంతవరకూ అక్కడి ప్రజలు బురదలో నుంచి నడవక తప్పడంలేదు. ఇది కేవలం ప్రజలకే కాదు, అదే రోడ్డులో ప్రయాణించే అధికారులు, ప్రజాప్రతినిధులకూ ప్రతిరోజూ కనిపించే సమస్య.మొత్తంగా చూస్తే, వర్షపు నీరు పారే మార్గాలపై అక్రమ నిర్మాణాలు, ప్రధాన రహదారులపై కట్టడాలు ఏర్పడినప్పటికీ వాటిపై అధికారులు మౌనం వీరుల్లా వ్యవహరిస్తుండటం ప్రజల ఆక్రోశానికి కారణమవుతోంది. ఇప్పటికే ప్రజలు అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, స్పందన లేకపోవడం విచారకరం. ఇటువంటి నిర్లక్ష్యమే ఇటువంటి సమస్యలకు మూలం అవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
**గ్రామ ప్రజల డిమాండ్..**వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి.అక్రమ నిర్మాణాలను తొలగించి రహదారికి స్వేచ్ఛ కల్పించాలి.పర్యవేక్షణ లేకుండా పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి.అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి..ఇంకా ఎంతకాలం ప్రజలు చెరువులాంటి రోడ్లపై నడవాల్సి వస్తుందో అని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు.

# నర్సాపురం మెటల్ క్వారీపై పూర్తి స్థాయి దర్యాప్తునకు ఆదేశాలు..

### రంపచోడవరం ఐటీడీఏ పీవో సింహాచలం...



**దేవీపట్నం,పెన్ పవర్,జూన్30:**
రంపచోడవరం మండలం నర్సాపురం గ్రామ సమీపంలో నిర్వహించబడుతున్న మెటల్ క్వారీ అక్రమ కార్యకలాపాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని సబ్ కలెక్టర్ కి మైనింగ్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్‌ను ఆదేశించారని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం తెలిపారు.సోమవారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయ సమావేశ హాలులో జరిగిన సమావేశంలో పిఓ మాట్లాడుతూ,నర్సాపురం సమీపంలో అక్రమంగా క్వారీ కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు ఆదివాసీ సంఘం అధ్యక్షుడు కుంజ శ్రీను ఫిర్యాదు చేశారని వెల్లడించారు.ఫిర్యాదుతో స్పందించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఈ వ్యవహారంపై సీరియస్‌గా తీసుకుని సంబంధిత అధికారులకు దర్యాప్తు చేయాల్సిందిగా సూచించారు.ఈ మేరకు రంపచోడవరం సబ్ కలెక్టర్,మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలంటూ అధికారిక ఆదేశాలు జారీ చేసినట్లు ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

# రాష్ట్ర మాల సంక్షేమ కార్పొరేషన్ అధ్యక్షుల పర్యటన

**అమలాపురం పెన్ పవర్ జూన్ 30:**
ఆంధ్రప్రదేశ్ మాల సంక్షే మ సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధ్యక్షులు డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ జూలై, 3, 4 తేదీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలలో పర్యటించనున్నారని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాకినాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి పెద్దిరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు . తాడేపల్లి నుండి తూర్పు గోదావరి జిల్లా చేరుకుని తూర్పు గోదావరి, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో జూలై 3,4 తేదీ లలో పర్యటించనున్నట్లు ఆయన వెల్లడించారు.రాష్ట్ర మాల సంక్షేమ సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ కుమార్ జూలై 4వ తేదీ శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లాలో ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాత్రికేయుల సమావేశం నిర్వహిస్తారని ఎగ్జిక్యూటి వ్ డైరెక్టర్ డి పెద్దిరాజు ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ పనితీరు పట్ల నమ్మకాన్ని పెంపొందించాలి

## కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం పెన్ పవర్ జూన్ 30:**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీపై క్రియా





త్మకంగా స్పందించి నూటికి నూరు శాతం సంతృప్తి కర స్థాయిలో పరిష్కరిస్తూ ప్రభుత్వ పనితీరు పట్ల అర్జీదారులలో నమ్మకాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారుల ను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో గోదావరి భవన్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమంలో సుమారు గా 250 అర్జీలను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ నిషా%శీ%తి జిల్లా రెవెన్యూ అధికారి రాజకు మారి డ్వామా పిడి మధుసూదన్, ఎస్ డి సి కృష్ణమూర్తి డి ఎల్ డి వో రవీంద్ర లు స్వీకరించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమ వారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చే అర్జీలను సంబంధిత జిల్లా అధికారులకు అదే రోజు సమర్పించి పరిష్కారానికి చర్యలు గైకొంటూ నిర్దేశిత గడువు లోపల ప్రతి అర్జీకి నాణ్యతతో పరిష్కారాన్ని అర్జీదారుల సంతృప్తి కొలమానంగా పరిష్కార మార్గాలు చూపాలన్నారు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల విజ్ఞాపనలను స్వీకరించి, అందుబాటులో ఉన్న అధికారులకు సమస్యలను నివేదించి అందుబాటులో లేని అధికారుల కార్యాలయానికి ఆన్లైన్ ద్వారా అర్జీలు సమర్పించారు.నిర్దేశిత గడువు లోగా పరిష్కారాలకై చర్యలు గైకొనాలని ఆదేశించారు.వివిధ సంక్షేమ పథకాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు సామాజిక భద్రతా పింఛన్లు, అందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇండ్ల మంజూరు, రెవెన్యూ సర్వే అంశాలు పై అర్జీలు అందా యన్నారు.గడువు దాటిన అర్జీలు లేకుండా అదే విధంగా ఒకసారి అందిన అర్జీ మరల మరలా అదే అంశంపై పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. గడువు దాటిన అర్జీలకు ఆస్కారం లేకుండా సకాలంలో పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. అర్జీలు సత్వర పరిష్కా రానికై ఎప్పటికప్పుడు క్రియాత్మకం గా స్పందించి నిర్దేశిత గడువు లోపల నాణ్యతతో పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ ఎస్ కార్తీక్ డిపిఓ శాంత లక్ష్మి ఆర్డబ్ల్యూఎస్ పంచాయితీరాజ్ ఎస్ ఈ లు కృష్ణారెడ్డి ,పి. రామకృష్ణారెడ్డి ఆరోగ్యశాఖ అధికారి దుర్గారావు దొర, , డీఎస్ఓ ఉదయ భాస్కర్ వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు సకలాంగులుగా జీవించాలి

## కలెక్టర్ మహేష్ కుమార్





**అమలాపురం /రావులపాలెం పెన్ పవర్ జూన్ 30:**
ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఆలింకో) సేవలను సద్వినియోగపరుచుకొని సమాజంలో సకలాంగులు మాదిరిగా జీవించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ దివ్యాంగులకు పిలుపునిచ్చారు. సోమవారం రావులపాలెం కేంద్రంగా దివ్యాంగులకు ఉపకరణాలను జిల్లా కలెక్టర్ స్థానిక శాసనస భ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, వికలాంగుల సాధికారత విభాగం వికలాం గులకు కృత్రిమ పరికరాలు, సంపరా చేస్తూ పునరావాస పంపిణీ ద్వారా సాధ్యమైనంత ఎక్కువ%శ్రీ% ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. కార్పొరేషన్ కార్యకలాపాలకు లాభదాయకత ఉద్దేశ్యం కాదనీ ప్రధాన లక్ష్యం అధిక సంఖ్యలో వికలాంగులకు మెరుగైన నాణ్యత గల సహాయ ఉపకరణాలను అందిస్తుందన్నారు.అన్ని రకాల వికలాంగులకు సేవలం దించడానికి ఒకే పైకప్పు కింద వివిధ రకాల సహాయక పరికరాలను ఉత్పత్తి చేసే ఏకైక తయారీ సంస్థ ఆలింకో అన్నారు. గత నవంబర్ నెలలో ఏడు నియోజక వర్గాల పరిధిలో ఆలింకో సామాజిక న్యాయ సాధికార సంస్థ దివ్యాంగులకు వికలాంగత్వాలపై సర్వే నిర్వహించి అవసరమైన పరికరాలను ఆ సర్వే ప్రకారం గుర్తించి కృత్రిమ ఉపకరణా లను తయారుచేసి పంపిణీ ప్రక్రియలు చేపట్టారన్నారు దీనిలో భాగంగానే ఈ పంపిణీ కార్యక్రమాన్ని ఇటీవల రామ చంద్రపురం లోని ప్రస్తుతం రావులపాలెం లోనూ నిర్వ హించడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగులు కార్యాల యాలకు వివిధ పనుల నిమిత్తం వెళ్లేందుకు అవసరమైన రాంపులు రీయిలింగులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. వారి వికలాంగత్వాలను గుర్తించి మనుగడ సాగించేలా ఆలింకో చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎంపీడీవోలు దివ్యాంగుల సంక్షేమం పట్ల దృష్టి సారించి అర్హులందరికీ వికలాంగ పింఛన్లు మంజూరు చేస్తూ సామాజిక న్యాయం చేకూర్చాలన్నారు. స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నేతృత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సామాజిక ఆర్థిక భద్రత కొరకై ఎన్టీఆర్ భరోసా ద్వారా అందించే పింఛన్లను పెంచి అందిస్తోందన్నారు.నియో జకవర్గ పరిధిలో 417 మంది దివ్యాంగులకు 630 ఉపకర ణాలను సుమారు రూ.68.21 లక్షల అంచనా వ్యయంతో సమకూర్చారన్నారు.వీటిలో బ్యాటరీ సైకిల్లు ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు,సంక కర్రలు, అందులకు చేతి కర్రలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, కుష్టు వ్యాధి గ్రస్తులకు సెల్ఫోన్లు రక్షణ పరికరాలు వంటి 630 పరికరాలను ఉచితంగా అందించారు.ఈ కార్యక్ర మంలో ఆర్డీవో పి శ్రీకర్ ఆలింకో సహాయ సంచాలకులు సునీత, ప్రతినిధి సాయికుమార్, వికలాంగులు వయోవృ ద్ధుల సంక్షేమ శాఖ ఏడి ఏ వై రాజు ఎంపీడీవో ఇ మహేశ్వరరావు,తాహసిల్దార్ ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాల సమస్యలపై గ్రీవెన్స్‌లో 97 దరఖాస్తులు..

### రహదారులు, ఇళ్ల మంజూరు, పాఠశాల మరమ్మతులపై వినతులు.

### తక్షణ పరిష్కారానికి చర్యలు - ఐటీడీఏ పీఓ సింహాచలం..

**దేవీపట్నం,పెన్ పవర్,జూన్30:**
రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)లో 97 దరఖాస్తులు స్వీకరించామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం తెలిపారు. ఆయా సమస్యలను పరిశీలించి, అర్హులైన దరఖాస్తుదారులకు తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ కార్యక్రమాన్ని గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్‌తో కలిసి నిర్వహించారు.వై.రామవరం మండలానికి చెందిన రాయగడపాలెం,పులుసు మామిడి గ్రామాల మధ్య 12 కి.మీ.సిసి రోడ్డుకు.వెట్టిచిలకల-దబ్బవలస రహదారి పనులు కొనసాగించాలని.ప్రభుత్వ హైస్కూల్ భవనాలకు మరమ్మతులు చేయాలని..పోలవరం ముంపు గ్రామాలైన పెనికిలపాడు, మూలమెట్టలకు ఇండ్ల మంజూరుపై..శోకులగూడెం-కోలాటం చింత, అన్నవరం-కడబాల గ్రామాల మధ్య సిసి రోడ్లకు..తాళ్లపాలెం-నిమ్మలపాలెం రహదారి మరమ్మత్తులు చేయాలని ఇతర గ్రామాల ప్రజలు వినతులు అందజేశారు.ఈ సమావేశంలో పలువురు శాఖాధికారులు,ఇంజనీర్లు, పశు సంవర్ధక,ఉపాధిహామీ, వ్యవసాయ,వెలుగు అధికారులు పాల్గొన్నారు.





# కాకినాడ రెవెన్యూ డివిజన్ రైతులకు పిలుపు

## వెంటనే నీటి పన్ను చెల్లించండి

**కాజులూరు, జూన్ 30, పెన్ పవర్:**
కాకినాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో వ్యవసాయ భూములను సాగు చేస్తున్న రైతులకు అధికారులు ముఖ్య విజ్ఞప్తి చేశారు. 2020 సంవత్సరంలో (1430 ఫసలి) సాంకేతిక సమస్యల కారణంగా రైతులు తమ భూములకు నీటి పన్ను చెల్లించలేకపోయారు. ఈ కారణంగా రైతులు బ్యాంకుల నుండి వ్యవసాయ రుణాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం ఆ సాంకేతిక సమస్యలను పరిష్కరించి, 1430 నుండి 1434 ఫసలీ వరకు (2020 నుండి 2024 వరకు) బకాయిలను గుర్తించి వాటిని చెల్లించేందుకు సాంకేతికంగా అభివృద్ధి చేసిన విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. ఈ మేరకు గ్రామ సచివాలయాల ద్వారా రైతులు తక్షణమే నీటి పన్నును నగదు లేదా %ఖూ×% ద్వారా చెల్లించి, రసీదును పొందవచ్చని కాజులూరు మండల తహశీల్దార్ జి. రవీంద్రనాథ్ ఠాగూర్ తెలిపారు.రైతులు తమ వ్యవసాయ భూముల వివరాలను సంబంధిత గ్రామ సచివాలయం లోని డిజిటల్ అసిస్టెంట్‌కు తెలియజేయాలి. అప్పుడు చెల్లించవలసిన నీటి పన్ను వివరాలను తెలుసుకొని వెంటనే చెల్లించవచ్చునని ఆయన సూచించారు. రైతులు చెల్లించిన పన్ను వివరాలు రెవెన్యూ రికార్డులైన “అడంగల్” లలో నమోదు అవుతాయి. తద్వారా భవిష్యత్తులో భూమిపై అనుభవ హక్కుల కోసం అవసరమైన డేటా అందుబాటులోకి వస్తుంది. అంతేగాక, రైతులు ఏ గ్రామ సచివాలయంలో అయినా నీటి పన్నును చెల్లించే వెసులుబాటును రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తహశీల్దార్ తెలిపారు.
అలాగే, “మీ సేవా” కేంద్రాల ద్వారా కూడా నీటి పన్నును ఆన్లైన్‌లో చెల్లించవచ్చని వివరించారు.రైతులు చెల్లించిన పన్ను ద్వారా గ్రామంలోని నీటి పారుదల వనరులు, కాలువలు అభివృద్ధికి ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.కావున, రైతులు తమ వ్యవసాయ భూములకు సంబంధించిన బకాయి నీటి పన్నును వెంటనే చెల్లించి రసీదును పొందాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆక్వా చెరువుల తవ్వకాలను తక్షణమే ఆపాలి..



6/30/25, 11:21 AM about:blank

అర్జీ రశీదు

PGRS - Collectorate
Monday
Dr. B.R. Ambedkar
Konaseema

| | | | |
|---|---|---|---|
| Grievance No | KNSM202506301718 | అర్జీ నమోదు తేది | 30-06-2025 |
| అర్జీ విభాగము | Fisheries-->Issues Related Aquaculture->Complaints From Adjacent Agriculture Farmers Regarding Seepage Of Saline Water | | |
| పేరు | SATTI DHANALAKSHMI | ఫోను | 9701179555 |
| జిల్లా | Dr. B.R. Ambedkar Konaseema | మండలము | Uppalaguptam |
| సచివాలయము | BHIMANAPALLI1-(R), 10491034 | ప్రస్తుత నివాసం | 2-9/2, 2-9/2, SAVARAPPALEM-(R), 10491031, Amalapuram, Dr. B.R. Ambedkar Konaseema |
| పరిష్కరించు అధికారి | Joint Director Of Fisheries, Konaseema | | |
| గడువు | 30 Day(s) | పరిష్కరించు గడువు తేది | 30-07-2025 |
| ఎన్రోల్మెంట్ ఆపరేటర్ | ఆపరేటర్-3, జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, కోనసీమ | | |

గమనిక! మీ యొక్క ఫిర్యాదు స్థితి కొరకు 1100 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోను చేసి **Grievance No** చెప్పగలరు.



**కోనసీమ, పెన్ పవర్,జూన్30:**
తమ పొలాలను ఆక్వా ముప్పు నుండి కాపాడాలంటూ కోనసీమ కలెక్టరేట్లో రెండవ సారి ధనలక్ష్మి ఫిర్యాదు చేసారు. ఉప్పలగుప్తం మండలం కిత్తన చెరువు గ్రామ పరిసరాలలో తన భూమికి ఆనుకుని కొందరు అక్రమ ఆక్వా చెరువులు తవ్వుతున్నారని,తవ్వకాలు నిలుపుదల చేయాలని గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి గత ఐదు రోజులుగా చెరువుల తవ్వకాలు యధావిధిగా కొనసాగడంతో రైతు సత్తి ధనలక్ష్మి జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదు చేశారు..

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## త్వరగా తిను సమస్యల పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు



**అమలాపురం పెన్ పవర్ జూన్ 30 :**
జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల వ్రాతపూర్వక అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి అని, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి గారు అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 32 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీ కి విన్నవించుకున్నారు.

# సొసైటీ అధ్యక్షుల పదవి ఆదివాసులకే కేటాయించాలి

## ఆదివాసీ జేఏసీ డిమాండ్..



**దేవీపట్నం,పెన్ పవర్,జూన్30:**
ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉన్న సొసైటీల్లో అధ్యక్షుల పదవులను ఆదివాసీయేతరులకు కేటాయించడం చట్ట విరుద్ధమని, ఈ పదవులను పూర్తిగా ఆదివాసీ రైతులతోనే భర్తీ చేయాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ... షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని భూములలో సుమారు 90 శాతం పైగా ఆది వాసులు పట్టాదారులుగా ఉండగా,సొసైటీ వ్యవస్థలో వారికి కేవలం డైరెక్టర్ పదవులు మాత్రమే ఇచ్చి,అధ్యక్ష పదవులను ఇతరులకు కేటాయించడం అన్యాయమనీ, ఇది షెడ్యూల్డ్ ఏరియా చట్టాలకు విరుద్ధమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి,అన్ని షెడ్యూల్డ్ ప్రాంత సొసైటీల్లో అధ్యక్షుల పదవులను ఆదివాసీ రైతులతోనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇలాంటి నియామకాల ద్వారా ఆదివాసుల హక్కులు కాలరాయబడకూడదని హెచ్చరిస్తూ,తగిన చర్యలు తీసుకోకపోతే తీవ్రంగా స్పందిస్తామని ఆయన అన్నారు.

## వాడపల్లిలో విశిష్ట సేవలతో

# వెంకటేశ్వర స్వామి దర్శనం

## ఆలయం భక్తులతో కిటకిటలాడింది

**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 30**
కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత చందన స్వరూపుడు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. సోమవారం స్వామివారికి ఆలయ అర్చకులు విశిష్ట సేవలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు, మేళకోలుపు సేవ,





అలంకరణ ఉత్సవంగా కొనసాగాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయంలో అమ్మవారి వసంత మండపంలో నిర్వహించిన అష్టోత్తర నిత్య కల్యాణ పూజలో శ్రద్ధాభక్తులతో భక్తులు పాల్గొని, స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భద్రత, ప్రసాదాల పంపిణీ, తాగునీరు, పార్కింగ్ వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని పేర్కొన్నారు.వేడుకల సమయంలో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రం ప్రత్యేక పుణ్యక్షేత్రంగా భక్తుల విశ్వాసాన్ని మరింతగా ఆకర్షిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

# కొబ్బరి ఆధారిత పరిశ్రమలకు జీఎస్టీ మినహాయింపునివ్వాలి



**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 30**
కొబ్బరి ఆధారిత పరిశ్రమలకు జీఎస్టీ మినహాయింపు నివ్వాలని కోనసీమ ప్రాంతానికి చెందిన సామాజిక వేత్త నేలపూడి స్టాలిన్ బాబు సెంట్రల్ జిఎస్టి అదనపు చీఫ్ కమిషనర్ ప్రశాంత్ కుమార్ కాకర్ల ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఐఆర్ఎస్ అధికారి ప్రశాంత్ కుమార్ ను ఇటీవల ఈ పదవిలో నియమించిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విశాఖపట్నంలో ని సెంట్రల్ జిఎస్టి కార్యాలయంలో పుష్పగుచ్ఛముతో అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోనసీమ సుభిక్షమైన వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా ఎంతో ఖ్యాతిగాంచిందని ఇటీవల కాలంలో కోనసీమ తలసరి ఆదాయం గణనీయంగా పడిపోతూ, కరువు కాటకాలకు నిలయమైన అనంతపురం కంటే కోనసీమ తలసరి ఆదాయం తక్కువగా ఉన్నదంటూ నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంతానికి చేయూతనివ్వ వలసిన అవసరం ఉన్నదని ఆయన తెలిపారు. జీఎస్టీ మినహాయింపులు ఇవ్వడం ద్వారా తలసరి ఆదాయం పెరిగే అవకాశం ఉన్నదని ఆయనకు వివరించారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని ఆయన హామీ ఇచ్చారని స్టాలిన్ బాబు తెలియజేశారు.

# పదవీ విరమణైన హెడ్ మాస్టర్

## సత్యనారాయణకు ఘన సన్మానం



**ఉంగుటూరు పెన్ పవర్, జూన్ 30:**
చేబ్రోలు సింహాద్రినగర్ మోడల్ ప్రైమరీ పాఠశాల హెడ్ mastar మారిశెట్టి సత్యనారాయణ పదవీ విరమణ నేపథ్యంలో గ్రామస్థాయి ఘన సన్మాన సభ సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాందే లక్ష్మీ సునీత అధ్యక్షత వహించగా, తాడేపల్లిగూడెం ఉపవిద్యాధికారి నిమ్మగడ్డ రవీంద్ర భారతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ఈ తరం ఉపాధ్యాయులకు మారిశెట్టి సత్యనారాయణ గారు నిజమైన మార్గదర్శులు. విద్యకు అంకితంగా పనిచేసిన ఆయన సేవలు స్ఫూర్తిదాయకం," అని కొనియాడారు.సన్మాన కార్యక్రమంలో మండల యూటీఎఫ్ నాయకులు శీతల సత్యనారాయణ, ఉనుముల రాంబాబు, డాకీ జోగినాయుడు, శ్రీధర్, కమల్ కుమార్, బొమ్మిడి అప్పారావు, పడాల తాతాజీ, కర్ణం బుజ్జి తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై హెడ్మాస్టర్ సత్యనారాయణ గారిని ఘనంగా సన్మానించారు.

**"గురువు కేవలం బోధకుడు కాదు... మార్గదర్శి కూడా" - సహచర ఉపాధ్యాయుడు**

"సత్యనారాయణ గారు స్కూల్కి ముందే వచ్చేవారు. తోట చెట్లను చూసేవారు, పిల్లల కూర్చోవడం సరిగా ఉందా అనేది గమనించేవారు. ఒక్కసారి విద్యుత్ లేకపోయినా, మట్టి బోర్డు మీదే పాఠాలు చెప్పారు. పాఠశాల పిల్లల హర్షధ్వానాలు 'గురువుగారు..' అంటూ ఊహించదగినవే. ఆయన చూపిన నైతిక విలువలు, క్రమశిక్షణ, విద్యా అభిలాష మా అందరికీ ప్రేరణ."

# జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం పై సమీక్ష



**అమలాపురం పెన్ పవర్ జూన్ 30:**
జూలై రెండో తేదీ బుధవారం జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సర్వసభ్య సమావేశానికి ప్రతి జిల్లా అధికారి పూర్తి సమగ్ర సమాచారంతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి సర్వసభ్య సమావేశం నిర్వహణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర సమాచారంతో జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావే శానికి హాజరై సభ్యులు కోరిన సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత ఆ శాఖల జిల్లా స్థాయి అధికారులదేనిని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



# కె గంగవరం సర్పంచ్ భర్త వెంకటేశ్వరరావు మృతి



**కె గంగవరం పెన్ పవర్ జూన్ 30:**
కేగంగవరం మండలం గంగవరం గ్రామ సర్పంచ్ కోటి నర్సమ్మ భర్త, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోటి వెంకట్రావు సోమవారం తెల్లవారు జామున 3 గంటలకు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన పార్థివ దేహానికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, మాజీ ఇండస్ట్రీల్స్ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, దంగేరు ఎంపీటీసీ కొప్పిశెట్టి లక్ష్మణ్, యంటపల్లి నాని, మల్లీడి వెంకట్రావు,రమణ తదితరులు పాల్గొన్నారు.వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు విచేసి వెంకటేశ్వరరావు మృతి దేహానికి నివాళులర్పించారు.

# ప్రజాస్వామ్య హక్కులను కాలరాసిన కాంగ్రెస్

## సంవిధాన్ హత్యా దివస్ కార్యక్రమంలో వక్తలు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 30:**
అధికారాన్ని కాపాడుకునేం దుకు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నాడు ఇందిరా గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో అత్యవసర పరిస్థితిని విధించి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం గ్రంధి మాణిక్యాలరావు డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన సంవిధాన్ హత్య దివస్ కార్యక్రమంలో పలువురు వ్యక్తులు అన్నారు. కార్యక్రమానికి బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. 1975లో నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని కోర్టు తీర్పునిచ్చిన నేపద్యంలో నాటి రాష్ట్రపతి ప్రకృద్దీన్ అలీ అహ్మద్ పై ఒత్తిడి తెచ్చి దేశంలో అత్యవసర పరిస్థితిని విధించి ప్రజల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాశిందని బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గం కన్వీనర్ ఈతకోట భీమ శంకర రావు విమర్శించారు. కేవలం వారి రాజకీయ ప్రయోజనాల కోసం ఈ విధమైన అరాచక పాలనను చేశారని దుయ్యబట్టారు. లక్షలాది మంది రాజకీయ నాయకులు, ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు యువతను జైలు పాలు చేశారన్నారు. జయప్రకాశ్ నారాయణ, అటల్ బిహారీ వాజ్పేయి, ఎల్ కే. అద్వానీ మొరార్జీ దేశాయి వంటి అందరూ నేతలు ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున నాటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. 1977 మార్చి 21వ తేదీన అత్యవసర పరిస్థితి ఎత్తివేసారని వివరించారు. నేటి యువత విద్యార్థులు దేశంలో గత చరిత్ర, ముఖ్య ఘట్టాలను తెలుసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు మాట్లాడుతూ 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం తమ అధికారాన్ని నిలబెట్టుకునేందుకు దేశంలో ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా




రాజకీయ పక్షాలు, విద్యార్థులు యువత పెద్ద ఎత్తున ఉద్యమించారని పేర్కొన్నారు. ఓ బి సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐనం బాలకృష్ణ మాట్లాడుతూ నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని హైకోర్టులో కేసు నమోదు అయిందని, ఆమె ఎన్నిక చెల్లదని కోర్టు తీర్పునివ్వడంతో రాష్ట్రపతి పై ఒత్తిడి తెచ్చి అర్ధరాత్రి దేశంలో ఎమర్జెన్సీని విధించారని పేర్కొన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి ఎల్కె అద్వానీ, మొరార్జీ దేశాయ్ వంటి ఎందరో నేతలను జైల్లో పెట్టారని దీనిపై ప్రజాస్వామ్య రాజకీయ పక్షాలు సంస్థలు విద్యార్థి యువత పెద్ద ఎత్తున నిజమించారన్నారు. ఉద్యమ ఫలితంగా నాటి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పారు అన్నారు. మరో వక్త బిజెపి పట్టణ కార్యదర్శి తుమరాడ చిన్న మాట్లాడుతూ నాటి ఇందిరాగాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం తమ స్వార్ధ ప్రయోజనాలు కోసం రాజ్యాంగంలోని 352వ అధికరణాన్ని దుర్వినియోగం చేస్తూ దేశంలో అత్యవసరపై స్థితిని నిర్మించారు అన్నారు. దీన్ని వ్యతిరేకించిన రాజకీయ నాయకులు వివిధ సంస్థల ప్రతినిధులు తోపాటు సామాన్య ప్రజలను సైతం జైలు పాలు చేశారని తూర్పారబడ్డారు. మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిఎన్నేటి వెంకట లక్ష్మి మాట్లాడుతూ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో అత్యవసర పరిస్థితిని గురించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హత్యాదినం పాటిస్తూ న్నట్టు తెలిపారు. భావి పౌరులైన విద్యార్థులు యువత ఈ విషయాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి నగేష్, కో - కన్వీనర్ రామగాని సత్యనారాయణ,యువ మోర్చా జిల్లా కార్యదర్శి పత్స గోపాల కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, గరగా ప్రసాద్,కార్యదర్శులు కసిరెడ్డి నాగదుర్గ, కోశాధికారి యార్నాల సూర్యనారాయణ , ఎస్వీ రంగారావు,గోకా మహాలక్ష్మి, కళ్యాణి,భీమవరపు వెంకటేశ్వర రావు, పిన్నింటి రామకృష్ణ, నీలం రమణ,యువ మార్చ నాయకులు కంచర్ల రాజా పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయంపై సిపిఎం విద్యుత్ సబ్ స్టేషన్ నందు నిరసన




**కూనవరం,పెన్ పవర్,జూన్ 30 :**
గత వారం రోజుల నుండి మండలంలోని గిరిజన గ్రామాలలో కరెంట్ లేక చీకటిలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు అన్నారు.ఈ సందర్భంగా భీమవరం కరెంట్ సబ్ స్టేషన్ లో సిపిఎం పార్టీ నిరసన కార్యక్రమం చేశారు.జిల్లా నాయకులు మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మండలంలోని గిరిజన గ్రామాలకు కరెంటు లేక చీకటిలో ప్రజలు ఇబ్బందులు పడుకున్న కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం వారి నిబద్ధతకు నిదర్శనం అన్నారు.విద్యుత్ అధికారులు స్పందించకపోవడం శోచనీయం అని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కోరారు.విద్యుత్ అంతరాయం పై ఏఈ రాజ్ కపూర్ ను వివరణ కోరగా సబ్ స్టేషన్ లో సాంకేతిక లోపం తలెత్తడం వలన విద్యుత్ అంతరాయం కలిగిన మాట వాస్తవమేనని, సంబంధిత అధికారులు వచ్చి ఎస్టిమేషన్ వేసి పై అధికారులకు తెలియపరచడం జరిగిందని తెలిపారు.త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఏఈ రాజ్ కపూర్ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకత్వం పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదం భాదితకుటుంబాన్ని పరామర్శించిన వైసిపి నాయకులు



**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 30**
గంగలకుర్రు అగ్రహారంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాదితుడు షేక్ నూర్జహన్ సాహెబ్ ను జెడ్పీటీసీ, వైఎస్సార్సీపీ పి.గన్నవరం నియోజకవర్గ కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు సోమవారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను బాధితుడు నూర్జహాన్ సాహెబ్ ను అడిగి తెలుసుకుని మనో ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎం.ఎం.శెట్టి, ఉందుర్తి నాగబాబు. రాయుడు షణ్ముఖ, సూదాబత్తుల రాము. రాయుడు కృష్ణమహేష్ పాల్గొన్నారు.

## గంగలకుర్రు అగ్రహారంలో అగ్నిప్రమాదం



**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 30**
గంగలకుర్రు అగ్రహారంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో రూ. 5 లక్షలు ఆస్తి నష్టం సంభవించింది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. షేక్ సుర్జహాన్ సాహెబ్ కు చెందిన డాబా ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఈ ప్రమాదంలో గృహావసరాల వస్తువులతో పాటు, ఏసీ, ఫ్రిజ్, మంచం, ఫ్యాన్సీ డ్రస్సులు ఖాళీ భూడిదయ్యాయి. అలాగే ఐదు కాసులు బంగారం, 25 తులాల వెండి, పాస్పోర్ట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లతో సహా అన్ని అగ్నికి ఆహుతయ్యాయి. సంఘటన స్థలాన్ని అమలాపురం అగ్నిమాపక అధికారులు సందర్శించి మంటలను అదుపు చేశారు. సంఘటన స్థలాన్ని సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, విత్తనాల ఇంద్రశేఖర్, మట్టపర్తి చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి సిహెచ్.మౌనిక, వీఆర్వో జి నాగలక్ష్మి పరిశీలించి బాదితులను ఓదార్చారు.

## బాలికను రక్షించిన పోలీసులకు తల్లిదండ్రుల కృతజ్ఞతలు

**కాకినాడ/కరప, పెన్ పవర్,జూన్ 30:**
కాకినాడ జిల్లా కరప పోలీస్ స్టేషన్ పరిధిలో జూన్ 8న రాజస్థాన్‌కు చెందిన బంజారా పాయల్ (15) అనే బాలికను అదే గ్రామానికి చెందిన యువకుడు ప్రేమ పేరిట మోసం చేసి కిడ్నాప్ చేసిన ఘటనలో పోలీసులు వేగంగా స్పందించి బాలికను కర్ణాటకలో గుర్తించి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు.ఈ సందర్భంగా బాలిక తల్లిదండ్రులు, బంధువులు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



# దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపిన కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**రావులపాలెం పెన్ పవర్ జూన్ 30**
దివ్యాంగుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి పనిచేస్తున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం రావులపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో, దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ ఉపకరణాలను ఉచితంగా







పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (అలింకో) ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్,ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో, నియోజకవర్గానికి చెందిన 417 మంది దివ్యాంగులకు 68 లక్షల రూ, విలువైన 630 కృత్రిమ ఉపకరణాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ, "దివ్యాంగుల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆలింకో సంస్థ, శాస్త్రీయ పరీక్షల ద్వారా అర్హులను గుర్తించి అవసరమైన పరికరాలను ఉచితంగా అందిస్తోంది. ఇది నిజంగా అభినందనీయం," అన్నారు.101 బ్యాటరీ ఆపరేటెడ్ మోటార్ సైకిళ్లు,59 ట్రై సైకిళ్లు,69 వీల్‌చైర్లు,65 నడక కర్రలు సహా అనేక పరికరాలను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ, "దివ్యాంగులకు సామాజిక న్యాయం, ఆరోగ్య సంరక్షణ, వృత్తి శిక్షణ వంటి అంశాల్లో ప్రోత్సాహం అందించడానికి ఈ కార్యక్రమాలు మార్గదర్శకంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.గత ఏడాది నవంబర్‌లో ఆలింకో సంస్థ ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించి దివ్యాంగుల లోపాలను శాస్త్రీయంగా పరీక్షించి, వారికి తగిన ఉపకరణాలను తయారు చేయించింది. మొత్తం జిల్లాకి రూ. 4 కోట్లు కేటాయించగా, అందులో కొత్తపేట నియోజకవర్గానికి రూ. 68,21,953 ఖర్చు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకర్, అనపర్తి నియోజకవర్గ పరిశీలకులు ఆకుల రామకృష్ణ, కొత్తపేట బిజెపి కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ, మిద్దె ఆదినారాయణ,కె. పట్టాభి రామారావు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ అవకాశంతో పలువురు దివ్యాంగులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందించారు. కొత్తపేట నియోజకవర్గం దివ్యాంగుల పట్ల చూపుతున్న చొరవకు ఇది మరో నిదర్శనంగా నిలిచింది అన్నారు.



## పాఠశాల కోసం పూర్వ విద్యార్థి నుంచి ఆర్థిక సాయం

**ఉంగుటూరు పెన్ పవర్ జూన్ 30:**
నారాయణపురం వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశ నాయకుల చిత్రపటాల ఏర్పాటుకు పూర్వ విద్యార్థుల నుంచి సాయం అందుతోంది. 1988%-%89 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థి శీతల వినాయకరావు సోమవారం పాఠశాల అభివృద్ధికి ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఇటీవల బదిలీపై హెడ్‌మాస్టర్‌గా నారాయణపురం హైస్కూల్‌కి వచ్చిన తోట పోతురాజు, దేశ నాయకుల ఫోటోలు ఏర్పాటుకు తన చిన్ననాటి స్నేహితులు, పూర్వ విద్యార్థుల సహాయాన్ని కోరారు. ఈ నేపథ్యంలో వినాయకరావు స్పందించి విరాళం అందించారని ఉపాధ్యాయులు తెలిపారు.విద్యార్థిగా చదువుకున్న పాఠశాల అభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థులు తోడ్పడటాన్ని గ్రామస్తులు అభినందించారు. "జిల్లాలో ఆదర్శంగా నిలిచే విధంగా నారాయణపురం హైస్కూల్ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తున్నాను" అని హెడ్‌మాస్టర్ పోతురాజు పేర్కొన్నారు.

## పనిచేయని ఫిల్టర్ బెడ్స్ చెరువు నీటితో చర్మ రోగాల బారిన ప్రజలు

**ఉంగుటూరు పెన్ పవర్, జూన్ 30:**
రావులపర్రు పంచాయతీ చెరువులో నీరు చిక్కబడటంతో ఫిల్టర్ కావడం లేదన్న వాస్తవం స్థానికులకు తలనొప్పిగా మారింది. నీటి శుద్ధి కోసం ఏర్పాటు చేసిన రెండు ఫిల్టర్ బెడ్లు పనిచేయకపోవడంతో, నేరుగా చెరువు నీటినే వాడాల్సి వస్తోంది. దీనివల్ల దురద, చర్మ వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వేసవిలో చెరువులో నింపిన నీటిని దాదాపు 45 రోజుల పాటు వినియోగించినట్లు తెలిసింది. ప్రస్తుతం నీరు చెరువు అడుగులో చిక్కిపోవడంతో, 'స్లో మీడియా ఫిల్టర్ బెడ్స్' పూర్తిస్థాయిలో పని చేయకపోవడమే ప్రధాన కారణంగా మారింది.మండల పరిషత్ నిధుల ద్వారా నాలుగు నెలల క్రితం రూ. 3.50 లక్షల వ్యయంతో ఫిల్టర్ బెడ్ల మరమ్మతులు చేపట్టినప్పటికీ, నీరు పూర్తిగా శుద్ధి కావడం లేదని గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితుల్లో స్వచ్ఛంద సంస్థల సహకారంతో





సంచార ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించాల్సి వస్తోంది. చెరువులో స్నానం చేసిన వెంటనే చర్మ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పలువురు వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు చెందిన అసిస్టెంట్ ఇంజనీరు రామారావు మాట్లాడుతూ "చెరువులో నీరు అడుగుభాగానికి చేరడం వల్ల ఫిల్టరేషన్ సరిగా జరగడం లేదు. ఎలూరు కాలువ నుంచి నీరు వస్తే చెరువును పూర్తిగా నింపేలా చేస్తాం. అలాగే ఫిల్టర్ బెడ్స్‌లో ఇసుక, మెటల్‌ను శుభ్రంగా కడిగే పనులు చేపడుతున్నాం" అని వివరించారు.పట్టిక చల్లే సూచనను పంచాయతీకి ఇచ్చినట్లు కూడా ఆయన తెలిపారు. కాగా, ప్రజలు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటిపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

# అక్రమ ఇసుక తవ్వకాలపై పటిష్ట నిఘా

### కలెక్టర్ మహేష్ కుమార్





**అమలాపురం పెన్ పవర్ జూన్ 30:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలపై పటిష్ట నిఘా విజిలెన్స్ కొనసాగు తుందని, నదీ గర్భంలో అక్రమ ఇసుక తవ్వకాలు పాల్పడే వారిపై కఠిన చర్యలు గై కొంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పర్యావరణ నిబంధన మేరకు జూన్ 1 నుండి అక్టోబర్ 15 వరకు నదీ గర్భంలో ఇసుక తవ్వకాలు నిలిపివేసి ప్రతి నియోజకవర్గంలో ఇసుక నిల్వ కేంద్రాల ద్వారా ఏ అవసరానికైనా ఇసుకను తరలిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నదీ గర్భంలో ఇసుక తవ్వకాలు నిర్వహించ కుండా గత మే 31వ తేదీ నుండి ఇసుక రీచుల కు వెళ్లే మార్గాలకు ట్రించు లు త్రవ్వడం జరిగిందని జూన్ 1 నుండి అక్టోబర్ 15 వరకు ఈ నిషేధం అమలవు తుందని ఆయన స్పష్టం చేశారు. కపిలేశ్వరపురం తాత పూడి లలో ఇసుక త్రవ్వకాలకు ఇచ్చిన అనుమతులు కంటే ఎక్కువ పరిమాణంలో ఇసుక రీచులలో తవ్వకాలు అక్రమం గా నిర్వహిస్తున్నారా అనే కోణంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి నేతృత్వంలోని రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ బృందంతో తనిఖీలు నిర్వహించి బిల్లులు జనరేట్, ఇసుక విక్రయాల రికార్డులను పరిశీలించారు.నదీ గర్భంలో ఇసుక త్రవ్వకాలు ఎట్టి పరిస్థితు ల్లోనూ నిషేధిత సమయంలో నిర్వహించరాదని ఆయన పునరుద్ఘాటించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడు తూ పర్యావరణ నిబంధనల అతిక్రమించరాదన్నారు. భవన, సీసీ రోడ్ల నిర్మాణ రంగాల అవసరాలకు ఇసుక నిల్వ కేంద్రాల నుండి మాత్ర మే ఇసుకను సరఫరా చేస్తా రని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలోని ఇసుక రీచ్ లు వద్ద భూగర్భ గనుల శాఖ పటిష్ట నిఘాతో నిషేధపు ఆజ్ఞలు అమలు చేస్తోందని తెలిపారు. నదీ గర్భంలో ఇసుక తవ్వ కాలు నిషేధిత సమయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ మేరకు ఇసుక నిల్వలను చేయడం జరిగిందని ఏ అవసరానికైనా నిల్వ కేంద్రం నుంచి ఇసుకను సరఫరా చేస్తారన్నారు. నదీ గర్భంలో ఇసుక రీచులకు గతంలో ఉన్న రహదారులకు అడ్డంగా ట్రించులు త్రవ్వ వడంతోపాటుగా నదీ గర్భంలోకి వెళ్లే మార్గాలను ధ్వంసం చేయడం జరిగిందని ఆమె తెలిపారు ఈ తనిఖీ కార్య క్రమంలో జిల్లా భూగర్భ గనుల శాఖ సహాయ సంచాలకులు ఎల్. వంశీధర్ రెడ్డి ఆర్డీవో డి అఖిల, తాసిల్దార్ డి శ్రీనివాస్, రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ ఏలూరు ఏ జి కిషోర్ బాబు రాయల్టీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# "ఆహా ఏమి రుచి" పాఠశాల మధ్యాహ్న భోజనంపై కలెక్టర్ ప్రశంస

### విద్యార్థులతో కలిసి సహపంతి భోజనం చేసిన కలెక్టర్, జేసి

కొవ్వూరు, పెన్ పవర్, జూన్ 30:
మండలంలోని మలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రశాంతి సోమవారం ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహ పంక్తి భోజనం చేశారు. భోజనం చాలా బాగుందని ప్రశంసించారు. ప్రతిరోజు ఇలాగే ఉంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న తీరుపై కలెక్టర్





పి.ప్రశాంతి సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కలెక్టర్ తమ పాఠశాలకు రావడంపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, మిడ్ డే మీల్ సిబ్బంది ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడుతూ భవిష్యత్తులో ఏమి కావాలి అనుకుంటున్నారు అంటూ కుశల ప్రశ్నలు వేయడం జరిగింది. అంతే ఉత్సాహంతో కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టర్ వెంట జిల్లా పాఠశాల విద్యాధికారి కే.వాసుదేవరావు తదితరులు ఉన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు సీపీఐ ఆధ్వర్యంలో సహాయ కార్యక్రమం





చింతూరు, పెన్ పవర్, జూన్ 30:
ఎటపాక మండలంలోని జిన్నగట్టు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో అపార నష్టం చవిచూసిన బాధిత కుటుంబాలకు సీపీఐ పార్టీ నేతలు మానవీయ సహాయహస్తం అందించారు. బాధితులను పరామర్శించిన సీపీఐ ప్రజా ప్రతినిధులు, వారికి బియ్యం, కూరగాయలు వంటి నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ, అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం వెంటనే సహాయం అందించాలని, సామాజికవేత్తలు, ఇతర సంఘాలు కూడా ముందుకొచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, మండల కార్యదర్శి ఎలీషాల నాగరాజు, మండల నాయకులు సున్నం శ్రీను, పద్దం సత్తమ్మ, సవలం శ్రీరాములు, జుట్టిపాక లక్ష్మి, జుట్టిపాక అన్నపూర్ణ, సోయం సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేసిన మంత్రి దుర్గేష్



కొవ్వూరు, పెన్ పవర్, జూన్ 30:
జూలై 1వ తేదీన కొవ్వూరు నియోజకవర్గం, తాళ్లపూడి మండలం, మలకపల్లిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ ఆర్డీవో కార్తీధాత్మసభా ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.చినరాముడు, రాజమండ్రి ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, అదనపు ఎస్పీ ఎమ్.మురళీకృష్ణ, సుబ్బరాజు, డీఎస్పీ జి.దేవకుమార్ తదితర జిల్లా పోలీస్ యంత్రాంగంతో ఏర్పాట్లపై మంత్రి కందుల దుర్గేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, స్థానిక కూటమి నాయకులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు బాధ్యతాయుతమైన విధులు నిర్వర్తించాలని, కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేయాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. సమర్థవంతమైన భద్రతా ఏర్పాట్లు, హెలిప్యాడ్, రూట్ మ్యాప్, ఇతర ఏర్పాట్లు చేయాలని, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని మంత్రి దుర్గేష్ సూచించారు.

# తప్పదు.. సర్దుకుపోదాం

### టిడిపి మండల కార్యకర్తల సమావేశంలో ఆప్కాబ్ చైర్మన్ గన్ని వ్యాఖ్య

తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 30:
ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా సర్దుకు పోవాలని, ఇది తప్పదని ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. తాడేపల్లిగూడెం మండలం చినతాడే పల్లి రోడ్డు లోని వెలమ కళ్యాణ మండపంలో సోమవారం టిడిపి మండల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ పరిమి రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీరాంజనేయులు మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి కలయికతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం లో కొన్ని ఇబ్బందులున్న మాట వాస్తవమన్నారు. ఉంగుటూరు, తాడేపల్లిగూడెం నియోజవర్గాల్లో ఈ సమస్య ఉందని, అయితే కూటమి ప్రభుత్వంలో పెద్దన్న పాత్ర టిడిపి పోషిస్తుందని తెలిపారు. అందువల్ల కొన్ని సమస్యలు సర్దుకు పోవలసిన అవసరత ఉందని చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు అనే పేరుతో తెలుగుదేశం పార్టీ ప్రజల వద్దకు వెళుతుందని నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటింటికి వెళ్లి ఏడాది కూటమి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని వివరించాలని చెప్పారు. తెలుగుదేశం, జనసేన కలిసిన స్థానాల్లో ఏ పనులైనా సగంగా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందనారు. 2029లో జగన్ అధికారంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఏం చేసిందో నిలదీయాలని జగన్ పిలుపునిచ్చారని, ఆ పిలుపును తిప్పి కొట్టాలని కోరారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ఏం చేసిందో మీడియా సాక్షిగా చెప్తామని వీరాంజనేయులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు సరిగా ఇచ్చారా, రోడ్లు వేశారా, రైతులకు ధాన్యం సొమ్ము ధాన్యం సొమ్ము వేసారా అని ప్రశ్నించారు. నియోజవర్గ పార్టీ పరిశీలకు నక్కా చిట్టిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. భవన నిర్మాణ కార్మికుల సమాఖ్య చైర్మన్ వలవల బాబ్జి




మాట్లాడుతూ టిడిపి ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులు వలన కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వాటిని అధిగమించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు. తమపై ఉన్న కేసులను తీసివేయడానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు పరిమి రవికుమార్ మాట్లాడుతూ తనకు రెండో పర్యాయం మండల పార్టీ అధ్యక్షుని పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఇచ్చిన అన్ని పనులు కొన్ని చేయకపోవచ్చు అని రానున్న కాలంలో పార్టీ అభివృద్ధికి తన వంతు సాయి శక్తుల కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా మద్దుకూరి ధనరాజు, టిడిపి నాయకులు కిలపర్తి వెంకట్రావు, రాంప్రసాద్ చౌదరి, వాడపల్లి సుబ్బరాజు, ముప్పిడి రమేష్, మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ కమిటీలను సన్మానించారు.

# పేదరికం లేని సమాజం కోసం పి4 కార్యక్రమం





### జిల్లా కలెక్టర్ పిలుపు

కాకినాడ, జూన్ 30, పెన్ పవర్:
పేదరికం లేని సమాజ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పి4 (ప్రతి ఇంటికి అభివృద్ధి ప్రతి జీవితానికి ప్రగతి) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రభుత్వ ఉద్యోగులు మార్గదర్శులుగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు.సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, మండల మరియు డివిజన్ స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. పి4 కార్యక్రమం, గృహనిర్మాణ ప్రగతి, జీఎస్టీ ఆదాయ సేకరణ వంటి అంశాలపై ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు మరియు ప్రజలను భాగస్వా ములుగా చేసుకుని పి4 కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని పేదల జీవితా ల్లో నవ వికాసం తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయి ఉద్యోగులు ఒక్కో బంగారు కుటుంబాన్ని, మండల స్థాయి ఉద్యోగులు రెండు, డివిజన్/జిల్లా సెంకండ్ ఇన్ ర్యాంక్ ఉద్యోగులు మూడు, జిల్లా అధికారులు ఐదు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని సూచించారు. బంగారు కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు సుమారు 15 ప్రమాణిక అంశాలతో జాబితాను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. మాపింగ్ ప్రక్రియను వారం పది రోజుల్లో పూర్తి చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని యండిఓలు, జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన లక్షా 2 వేల బంగారు కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు. గృహనిర్మాణంపై సమీక్షిస్తూ, వర్షాకాలం తీవ్రత పెరగకముందే వారం రోజుల్లో గృహనిర్మాణ పనులను వేగవంతం చేయాలని యండిఓలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఇసుక, సిమెంట్, ఐరన్ సరఫరా లోపం లేదని, వారానికి కనీసం 270 గృహాల నిర్మాణం పూర్తి చేయాలని, 500 గృహాలను తదుపరి దశకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జీఎస్టీ పై సమీక్షలో, వివిధ ప్రభుత్వ శాఖలతో పనిచేస్తున్న బిజినెస్ ఎంటిటీల నుండి గూడ్స్, సర్వీసెస్ జీఎస్టీ సక్రమంగా వసూలు అయ్యేలా వాణిజ్య పన్నుల శాఖతో సమన్వయంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైతే పన్ను ఎగవేతదారు లకు నోటీసులు జారీ చేసి రికవరీ చట్టం అమలు చేయాలని తెలిపారు. వేతనం 15,000 రూపాయలు మించిన ఉద్యోగులందరిని వృత్తి పన్ను చెల్లింపుదారులుగా నమోదు చేసి పన్ను వసూలు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, మున్సిపల్ కమిషనర్ భావన, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ జి. సుమతి, డిఆర్ఓ జె. వెంకటరావు, ట్రైనీ కలెక్టర్ మనీషా, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, గృహనిర్మాణ శాఖ పిడి ఎన్.వి.వి. సత్యనారాయణ, సిపిఓ పి. త్రినాద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం అందించాలంటూ అధికారులకు ఆదేశాలు

### జిల్లా కలెక్టర్ మన్మోహన్





కాకినాడ, జూన్ 30, పెన్ పవర్:
వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీనీ నాణ్యమైన పరిష్కారం అందివ్వాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ట్రైన్ ని కలెక్టర్ మనీషా, హౌసింగ్ పీడీ ఎన్ వి వి సత్య నారాయణ , జిల్లా పరిషత్ సీఈవో వివిఎస్ లక్ష్మణ్ రావు, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీధర్ , సిపిఓ త్రినాథ్ రావు, ఇతర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుప్రక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు చెందిన మొత్తం 556 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచేలా పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీనీ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారించా లన్నారు. పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి తర్వాత వాటిని మరలా రాష్ట్రస్థాయిలో ఆడిట్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి ఆడిట్లో గుర్తించిన లోపాలపై సంబంధిత జిల్లా అధికారులకు మెమోలు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎక్కువ పిర్యాదులు రీ ఓపెన్ అయ్యే శాఖలు అధికారులు దరఖాస్తుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు నని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీ దార్లు తమ అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసు కోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# సారా ముఠాపై ఎస్పై మెరుపు దాడి

### కింద్ర రిజర్వ్ ఫారెస్ట్‌లో పోలీసుల ఆపరేషన్ - సారా తయారీదారుడు అరెస్ట్

రాజవొమ్మంగి, పెన్ పవర్ జూన్ 30 : ఏజెన్సీలో సారా దందాలు కళ్లదూసే స్థాయికి చేరుతున్న నేపథ్యంలో... రాజవొమ్మంగి పోలీసులు చురుగ్గా చర్యలు చేపట్టారు. ఎస్పై ఈ. నరసింహమూర్తి గారి నాయకత్వంలో సోమవారం ఉదయం కింద్ర గ్రామ శివారులోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ దాడిలో ఒక వ్యక్తి అడవిలో గుట్టుచప్పుడు కాకుండా సారాను తయారు చేస్తూ పట్టుబడ్డాడు. అతని వద్ద నుంచి 6 లీటర్ల సిద్ధమైన సారాను స్వాధీనం చేసుకున్నారు. బెల్లం ఊట 100 లీటర్లను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ముద్దాయిని అదే రోజు అడటేగల కోర్టుకు రిమాండ్‌కు తరలించారు."ఇకనైనా మేల్కొనండి" ఎస్పై హెచ్చరిక సారా తయారీ, రవాణా, విక్రయాల్లో ఎవరైనా చిక్కుకుంటే చట్టపరంగా గట్టిపోటే ఉంటుందని ఎస్పై నరసింహమూర్తి గారు స్పష్టం చేశారు.గ్రామస్తులు అలాంటి అక్రమాలను సహించకూడదని, ఏ చిన్న సమాచారం అయినా వెంటనే పోలీసులకు అందించాలని ఆయన ప్రజలను కోరారు. "అక్రమాలకు అండగా ఉండే వారికి కూడా చట్టం ఊరించదు," అని హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో విద్యా కానుక కిట్లు పంపిణీ



**అల్లవరం, పెన్ పవర్, జూన్ 30**

అల్లవరం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక కిట్స్ పంపిణీలో భాగంగా అల్లవరం హైస్కూల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నయినాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన యూనిఫామ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యారంగం అభివృద్ధికి కృషి చేయాలని, విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందజేయాలని, అందుకోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. ఈ పాఠశాల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పనకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లవరం ఎంపీపీ ఇళ్ల శేషగిరి రావు , జడ్పిటిసి కొనుకు గౌతమి శ్రీనివాసరావు, కొనుకు బాపూజీ , పాఠశాల ఎస్ఎంసి వైస్ చైర్మన్ చేట్ల అరుణ గారు, బండిగుప్తాపు పాండురంగ , అడపా కృష్ణ మామిడి చెట్టు శ్రీను , సుంకర సాయి , ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లారీల వేగం ఆపకుంటే...

### ప్రత్తిపాడు రోడ్లపై మానవ ప్రాణాలకు ముప్పు!

### తహశీల్దార్‌కు పీసీసీ సభ్యుడు ధరణాలకోట శ్రీను వినతిపత్రం

### ప్రజల్లో ఆందోళన, భయంతో వాహనదారులు



**ప్రత్తిపాడు, జూన్ 30, పెన్ పవర్:**

ప్రత్తిపాడు మండలంలోని ప్రధాన రహదారిగా ఉపయోగపడుతున్న మెయిన్ రోడ్డులో ఇటీవల భారీ లారీల (టిప్పర్ల) నిర్బంధ రవాణా ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. ముఖ్యంగా స్కూల్ పిల్లలు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు ఈ లారీల వేగాన్ని తట్టుకోలేక తల్లడిల్లుతున్నారు. ఈ నేపథ్యంలో లారీ రవాణాను నియంత్రించాలని కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యుడు ధరణాలకోట శ్రీను తహశీల్దార్‌కు లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు.వేగం అదుపులో లేకుండా లారీల దూకుడు పెరిగింది.ప్రత్తిపాడు మెయిన్ రోడ్డులో రోజూ పదుల సంఖ్యలో లారీలు ఇసుక, మట్టి, నల్లపిక్క లా వహిస్తూ దూసుకు పోతున్నాయి. వీటి వేగం సాధారణ రహదారి నియమాలను అతిక్రమిస్తుండటంతో ప్రమాదాలు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “రాష్ట్రం, కేంద్రం చేసిన రవాణా చట్టాలను పాటించకపోవడం, వాహనాలు లోడ్ పరిమితికి మించి నడవడం ఆందోళన కలిగిస్తోంది” అని వారు తెలిపారు.స్కూల్ పిల్లలకు ప్రాణభయంపాఠశాలకు వెళ్లే చిన్నారులు, పొలం పనుల కోసం బైక్‌పై వెళ్లే రైతులు లారీల వేగం ముందు భయంతో గడగడలాడుతున్నారు. “చిన్న పిల్లలు ఆటలో పరిగెత్తుతూ రోడ్డు దాటుతుంటే మనం వణికిపోతున్నాం” అని స్థానిక తల్లులు చెప్పుకున్నారు. స్థానిక తహసిల్దార్ కు అందజేసిన వినతిపత్రంలో లారీల వేగాన్ని అదుపు చేయాలంటూ పలు అంశాలు తెలిపారు.

# కూటమి ఏడాది పాలనపై ఇంటింటా ప్రచారం

### పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి

**కె గంగవరం పెన్ పవర్ జూన్ 30:**

కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు నినాదంతో పార్టీ శ్రేణులు ఇంటింటా విస్తృత ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమం ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. సోమవారం రామచంద్రపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన రామచంద్రపురం రూరల్ మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు కూటమి సుపరిపాలన ప్రజలకు అర్థమయ్యేలా వివరించేందుకు పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని అన్నారు. ఏడాది పాలనలో సాధించిన విజయాలు, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ఇంటింటా వివరించేందుకు డోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టి, మై టిడిపి యాప్ ను ప్రజలకు పరిచయం చేస్తామన్నారు. ఇప్పటికే యాప్ ను ఉపయోగించే విధానాన్ని అమలాపురం పార్లమెంటు కన్వీనర్ పలివెల ప్రకాష్ శిక్షణ ఇచ్చారన్నారు. ఏడాదిలోపే 90 శాతం పైగా హామీలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందామన్నారు. రామచంద్రపురం నియోజవర్గ ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, మండల ఎన్నికల పరిశీలకులు కొప్పిశెట్టి మాధవరావు లు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పట్టణ, గ్రామ కమిటీలు విజయవంతంగా నియమించడం జరిగిందని, జూలై 2 నుంచి జరిగే ఇంటింటా ప్రచార కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వీరభద్ర రావు, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంకే సాంబశివరావు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత రామచంద్రపురం రూరల్ మండల ఎన్నికల పరిశీలకులు కొప్పిశెట్టి మాధవరావు, వాసంశెట్టి సత్యం, కాకినాడ రామారావు, ఇతర నాయకుల సమక్షంలో రూరల్ మండల అధ్యక్షులుగా కొత్తపల్లి శ్రీనుబాబుతో పాటు, 25 గ్రామ కమిటీలు, 14 యూనిట్లు, 79 బూతులు, 6 క్లస్టర్ ను సభలో ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీలను హర్షధ్వానాల మధ్య అభినందనలు తెలిపారు.




# వెంకటాయపాలెం గ్రామస్తులు మా సమస్యలను పరిష్కరించాలంటూ ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌కు వినతి

**-సానుకూలంగా స్పందించిన కమిషనర్ రామ్ సుందర్ రెడ్డి -ఎమ్మెల్యే శిరీష ముంపు ప్రజల సమస్యలను వివరించి పరిష్కరించాలన్నారు**

**కూనవరం,పెన్ పవర్,జూన్ 30.**

కూనవరం మండలం వెంకటాయపాలెం పోలవరం నిర్వాసిత గ్రామస్తులు పోలవరం ఆర్ అండ్ ఆర్ కమిషనర్ రామ్ సుందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష ని తెలుగు యువత అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి రంజిత్ ఆధ్వర్యంలో విజయవాడలో కలిశారు.వెంకటాయపాలెం గ్రామస్తులు కమిషనర్ వద్ద మా యొక్క సమస్యలను పరిష్కరించాలంటూ కోరారు. 2022 సం లో నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, ముంపుకు సంబంధించి రెండు పర్యాయాలు సర్వేలు పూర్తి చేశారని,సర్వే అయినట్లుగా మాకు ధ్రువపత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.రెండు పర్యాయాలు సర్వే పూర్తి చేసుకుని కూడా ఇప్పటి వరకు మిగిలిన సర్వేలు పూర్తి చేయకపోవడానికి గల కారణం ఏమిటని ప్రశ్నించారు.మా గ్రామాన్ని కూడా 41.15 కాన్ టూర్ లో కలిపి మా గ్రామానికి ఆర్ అండ్ ఆర్ మరియు పునరావాస ప్యాకేజీని ఇప్పించాలని పోలవరం కమిషనర్ ను కోరారు.ఆర్ అండ్ ఆర్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా మీ యొక్క గ్రామాన్ని 41.15 కాన్టూర్ లో కలుపుతామని మిగిలినటువంటి సర్వేలు కూడా పూర్తి చేస్తామని తెలిపారు.సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష కమిషనర్ కు ముంపు బాధితుల సమస్యలను వివరిస్తూ పోలవరం ఆర్ అండ్



ఆర్ కమిషనర్ ను త్వరితగతిగా పరిష్కరించాలని అన్నారు.ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ ముంపు మండలాల ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు,ఆర్ అండ్ ఆర్ కమిషనర్ దృష్టికి నా నియోజకవర్గ ముంపు ప్రజల సమస్యలను పరిష్కరించాలంటూ వారికి నష్టపరిహారం చెల్లించి త్వరితగతిన పునరావా కేంద్రాలకు తరలించాలని పదేపదే చెప్పడం మా యొక్క అదృష్టమని అన్నారు.

# మహా న్యూస్ పై భౌతిక దాడులు ప్రజాస్వామ్యానికి విఘాతం

### కలెక్టర్ షాన్మోహన్‌ను కలిసిన

### జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్ )

**కాకినాడ, పెన్ పవర్,జూన్30:**

హైదరాబాద్ మహా న్యూస్ కార్యాలయం పై బి ఆర్ ఎస్ కు చెందిన వ్యక్తులు దాడులు జరిపి విధ్వంసం సృష్టించటాన్ని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్ ) తీవ్రంగా ఖండించింది.జిల్లా కలెక్టర్ షాన్మోహన్ కు జాప్ కమిటీ సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ఎస్.ఎమ్.కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రసారం చేసిన వార్తలపై అభ్యంతరాలు ఉంటే వివరణ ఇవ్వడం, చట్టపరంగా లీగల్ నోటీసులు ఇవ్వడం అలా కాని పక్షం లో ప్రెస్ కౌన్సిల్ అఫ్ ఇండియా కు పిర్యాదు చేయడం వంటి మార్గాలు ఉండగా, అందుకు విరుద్ధంగా గుండాలతో దాడులు చేయటాన్ని



కలెక్టర్ దృష్టికి తెచ్చారు.తెలంగాణ ప్రభుత్వం తక్షణమే దాడులు కు పాల్పడిన బి ఆర్ ఎస్ శ్రేణులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.కాకినాడ జాప్ అధ్యక్షుడు ఎంఎన్ఎస్ కనకాద్రి మాట్లాడుతూ వార్తలపై అభ్యంతరాలు ఉంటే ఏకంగా మీడియా కార్యాలయం పై దాడి చేయడం, రౌడీలతో కలిసి ఆస్తులు ధ్వంసము చేయడం దారుణమని పేర్కొన్నారు.ఇది మీడియా పై బెదిరింపులు గా భావిస్తున్నామన్నా రు. .మహా న్యూస్ కార్యాలయానికి రక్షణ కల్పించడంతో పాటు, కార్యాలయంలో జరిగిన నష్టాన్ని వారి నుంచే రికవరీ చేయాలని, దాడికి పాల్పడిన వారు అందుకు ప్రేరేపించిన వారిపై చట్టపరంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని జాప్ నేతలు కోరారు.జిల్లాకలెక్టర్ షాన్మోహన్ సాను కూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో మంతెన శ్రీనివాస్ వర్మ, కట్ట వెంకట్,గీసాల శ్రీనివాస్,పరమేష్, శ్రీహరి, వెంకట్,మంగా వెంకట శివ రామకృష్ణ తో పాటు పలువురు జాప్ సభ్యులు పాల్గొన్నారు.

### రాజవొమ్మంగిలో మెడికల్ షాపులపై

# డ్రగ్ ఇన్స్పెక్టర్ దాడి

### బిల్లు ఇవ్వకుంటే కఠిన చర్యలు : కళ్యాణి హెచ్చరిక



**రాజవొమ్మంగి, పెన్ పవర్ జూన్ 30**

రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఉన్న మెడికల్ షాపులపై సోమవారం పాడేరు డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎన్.కళ్యాణి ఆకస్మిక తనిఖీ చేశారు. మండల కేంద్రంలో ఉన్న ఏడూ మెడికల్ షాపులపై ఈ తనిఖీలు నిర్వహించారు. పలు షాపుల్లో బిల్లులు ఇవ్వకుండా మందులు విక్రయిస్తున్నట్టు గుర్తించిన ఆమె, “ప్రతి షాపు బిల్లులు ఇవ్వడం తప్పనిసరి. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటాం,” అని పెన్ పవర్ రిపోర్టర్‌కి డ్రగ్ ఇన్స్పెక్టర్ కళ్యాణి తెలిపారు.కాలం గడిచిన మందులపై ప్రత్యేక తనిఖీ జరిపిన ఆమె, అలాంటి మందులు ఏ షాపులోనూ లభించలేదని పేర్కొన్నారు. ప్రస్తుతంగా జ్వరం, దగ్గు, బిపి, షుగర్ వంటి సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులే అందుబాటులో ఉన్నాయని వివరించారు. అలాగే, రిజిస్టర్ లేని షాపులపై కఠిన వైఖరి తీసుకుంటామని హెచ్చరించారు. “రెగ్యులర్‌గా రిజిస్టర్ పూర్తి చేయకపోతే తదుపరి దశలో చర్యలు తప్పవు,” అని తెలిపారు. రాజవొమ్మంగిలో ప్రజల ఫిర్యాదుల ఆధారంగా తనిఖీ చేపట్టినట్టు తెలిపారు.

# విద్యుత్తు సమస్యలపై ఏ.ఈ తో ప్రశ్నస్తున్న ఎం.పి.పి.

### - ఎం.పి.పి.కారం లక్ష్మి,సి.పి.ఎం.పార్టీ నాయకులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.జూన్.30**

మండల పరిధిలోని గ్రామాలలో ప్రతిరోజు విద్యుత్తు ట్రిప్ అయి విద్యుత్తు రాకుండా పోతున్న విషయాన్ని మండల ప్రజలు సోమవారం మండల ఎం.పీ.పీ.కారం లక్ష్మి,కు తెలియ జేయడంతో వెంటనే స్పందించిన ఎం.పీ.పీ. విద్యుత్తు ఏ.ఈ.(కూనవరం సబ్ స్టేషన్) వారిని మండల ప్రజా పరిషత్ కార్యాలయం కు పిలిపించి ప్రతిరోజు ఏ కారణం చేత విద్యుత్తు లేకుండా పోతుందని,విద్యుత్తు లేక పోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, ఎందుకు ఈ సమస్య వచ్చిందని ప్రశ్నించారు.ఈ సమస్య పై విద్యుత్తు ఏ.ఈ.మాట్లాడుతూ వి.ఆర్.పురం మండలానికి సంబంధించిన ఫీడర్,ట్రాన్స్ఫర్,పూర్తిగా కాలిపోవడం వలన ఎక్కువగా లోడ్ పడి ప్రతిసారి ట్రిప్ అవుతుందని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికు తీసుకు పోవడం జరిగిందని,కొత్త ట్రాన్స్ఫర్,మంజూరు కొరకు నివేదిక తయారు చేసి సంబందిత అధికారులకు పంపామని ఒక వారం రోజులు సమయం పడుతుందని విద్యుత్తు కొత్త ట్రాన్స్ఫర్,వచ్చే వరకు ప్రజలకు ఇబ్బందులు తప్పవని తెలిపారు.శ్రీ రామగిరి చెరువు వద్ద విద్యుత్తు స్థంబాలు పైకి మార్చాలని అడవి వెంకన్నగూడెం వాగు వద్ద ఉన్న స్థంబాలు ఎత్తు పెంచాలని విద్యుత్తు ఏ.ఈ.కు తెలిపారు.విద్యుత్తుకు సంబందించిన పనులను వెంటనే చేపట్టతాము అని ఏఈ.హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్,పోడియం శ్రీరామమూర్తి,కారం సుందరయ్య,గుండుపూడి లక్ష్మణరావు,కమ్మసిచ్చు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పంతం సందీప్ జన్మదిన వేడుకలు

### జిజిహెచ్‌లో అన్నదానం



**కాకినాడ రూరల్, జూన్ 30, పెన్ పవర్:**

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు పంతం సందీప్ (బబ్లు) జన్మదినాన్ని సోమవారం సందర్భంగా జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తాటికాయల వీరబాబు ఆధ్వర్యంలో కాకినాడ




ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జి.జి.హెచ్) ఆవరణలో సుమారు వెయ్యి మంది రోగులు, కార్మికులకు అన్నదానం నిర్వహించబడింది.ఈ సందర్భంగా తాటికాయల వీరబాబు మాట్లాడుతూ, “తండ్రికి తగ్గ తనయుడిగా పంతం సందీప్ నియోజకవర్గ ప్రజల సమస్యలకు గళం వినిపిస్తూ, పరిష్కార మార్గాలు చూపిస్తూ జనం మెచ్చిన యువ నాయకుడిగా నిలుస్తున్నారు. ఆయురారోగ్యాలతో ఉండి మరింత ప్రజాసేవ చేసేందుకు దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాం” అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సిరంగి శ్రీనివాసరావు, తోటకూర సతీష్, గోపు వెంకటరమణ, గేదెల చిన్నారావు, సురేష్ నాయుడు, రామిశెట్టి సునీల్, తురగా సంతోష్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొల్లపాలెం అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించిన హెచ్‌ఎం సుశీలమణి



గొల్లపాలెం, జూన్ 30, పెన్ పవర్:
గొల్లపాలెం-1 పాపయమ్మపేట అంగన్‌వాడి కేంద్రాన్ని సోమవారం హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుశీలమణి పరిశీలించారు. ఆమెతో గొల్లపాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు నక్క శ్రీను, స్థానిక ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న సేవల స్థితిగతులు, పోషణ, శుభ్రత అంశాలపై సమీక్షించినట్టు సమాచారం. స్థానిక స్థాయిలో ఈ కేంద్రాల పనితీరును మెరుగుపర్చే దిశగా పలు సూచనలు చేశారు.

# దివంగత ఎంపిపి కేతా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ



అమలాపురం /రాజోలు పెన్ పవర్, జూన్ 30:
అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాస్ స్వర్గస్తులైనారని, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, కొత్తపేట నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్యానందరావు, మాజీ డిప్యూటీ స్పీకర్ ఎ వి సూర్యనారాయణరాజు లు కేతా శ్రీనివాస్ చిత్రపటానికి పతానికి నివాళులు అర్పించినారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో గుబ్బల శ్రీనివాస్, చాగంటి స్వామి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో గొంటివానిపాలెం లో ధర్నా...





అడ్డతీగల, పెన్ పవర్, జూన్ 30
అడ్డతీగల మండలంలో సోమవారం సి.పి.ఎం రాజవొమ్మంగి మండల శాఖ ఆధ్వర్యంలో జె .అన్నవరం నుండి ఏలేశ్వరం వెళ్లే ప్రధాన రహదారి రెండు దశాబ్దాల కాలంలో శిథిలావస్థకు చేరుకున్నది. వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేస్తూ, గొంటివానిపాలెం, రమణయ్యపేట మధ్యలో ధర్నా కార్యక్రమానికి సిపిఎం నాయకులు లోతా.రామారావు ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు, అయితే ఈ రోడ్డు విషయంలో ఖచ్చితమైన హామీ కావాలని లోతా.రామారావు పట్టు పట్టారు ఈ నేపథ్యంలో అడ్డతీగల పోలీస్ సిపిఎం కార్యకర్తలకు మధ్య కొంతసేపు వాగ్వాదం జరిగింది .అనంతరం రంపచోడవరం ట్రైబల్ వెల్ఫేర్ ఈ.ఈ హామీతో ధర్నా కార్యక్రమాన్ని విరమించారు.

# ఎంపీడీవో రాజుకు ఘన సత్కారం

ఆలమూరు, పెన్ పవర్, జూన్ 30:
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి డిఎల్పిఓ, ఎంపీడీవో ఏ.రాజుకు మండల పరిషత్ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సోమవారం ఘన సత్కారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగ డే కార్యక్రమాలను ప్రజలలోకి అత్యంత వేగవంతంగా తీసుకుని వెళ్లి అవగాహన కల్పించిన సేవలకు గాను గుర్తింపుగా జిల్లా ఉత్తమ సేవ అవార్డు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి చేతుల మీదుగా అందుకున్న విషయం విధితమే. మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్ సమక్షంలో మండల ప్రజా పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు దుస్సాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి అభినందించారు. అలాగే ఆయన మరిన్ని అవార్డులు తీసుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారంతా ఆకాంక్షించారు.

# అడ్డతీగల తాసిల్దార్ పదవీ విరమణ.





అడ్డతీగల, పెన్ పవర్ ,జూన్ 30
అడ్డతీగల మండలం తాసిల్దార్ కే. సూర్యరావు పదవి విరమణ కార్యక్రమం అడ్డతీగల సాయి సన్నిధి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఆఫీసర్ మరియు గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు కే. సూర్యరావు రంపచోడవరం మండలం సీతపల్లి గ్రామస్తులు. ఏజెన్సీ ప్రాంత వాసుడు అయినప్పటికీ తన సర్వీసు మొత్తం కాకినాడ కలెక్టరేట్ , అనపర్తి,బిక్కవోలు,రామచంద్రపురం , కపిలేశ్వరం, జగ్గయ్యపేట,కే గంగవరం మైదాన ప్రాంతంలోనే చేశానని ఏజెన్సీ వాసుడైన నేను ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయాలని ఆలోచనతో, అడ్డతీగల తాసిల్దారుగా ఇక్కడకు వచ్చి ఇక్కడ ఉన్న విజెన్సీ ప్రజలకు పనిచేసే అవకాశం కలిగిందని, మొత్తం నా సర్వీసు 38 సంవత్సరాలు పూర్తయిందని చివరిగా నా సొంత ప్రాంతంలోనే పదవీ విరమణ చేయడం తన పూర్వజన్మ సుకృతమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్స్, వీఆర్వోలు ,సర్వేయర్స్, మరియు రెవెన్యూ సిబ్బంది, గిరిజన సంఘ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెయ్యేరులో దత్తత కుటుంబాలకు మౌలిక సామాగ్రి పంపిణీ



అమలాపురం /కాట్రేనికోన పెన్ పవర్ జూన్ 30 :
పి ఫోర్ సర్వేలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో జరిగిన మీటింగ్ లో తెలుగుదేశం నాయకులు త్సటపల్లి నాగు బంగారు కుటుంబం దత్తత తీసుకున్న విషయం పాఠకులకు తెలిసిందే.. కార్యక్రమంలో భాగంగా సోమవారం మడికి లక్ష్మి కుటుంబాన్ని త్సవటపల్లి నాగేంద్ర ( నాగు) దత్తతి తీసుకోవటం జరిగినది .వారి కుటుంబానికి , పిల్లలకి చదువు నిమిత్తం కావలసిన బుక్స్ ప పెన్నులు, వాటర్ బాటిల్స్ తదితర సామాగ్రి , జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ కు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని అన్ని స్కూలుకు ఈరోజు నుండి ఉచితంగా వాటర్ సప్లై చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చెయ్యేరు గ్రామ సర్పంచ్ చెల్లి సురేష్ ,ఉప సర్పంచ్ త్సవటపల్లి బీవీవి నారాయణస్వామి (వెంకటేశ్వరరావు) , ఎంపీటీసీ గుత్తుల సూర్య మహాలక్ష్మి ,నంద్యాల వెంకన్న బాబు నామన వెర్రి బాబు, త్సవటపల్లి హర్ష , వుచ్చుల నారాయణ ,గొల్లపల్లి శ్రీనివాస్ , బొక్క శ్రీను, గిడ్డి చంటిబాబు, మండల తహసిల్దార్ ఎంపీడీవో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి విత్తనాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ

పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 30 :
పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించి విద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యా బోధన అందించడం జరుగుతుందని, విద్యార్థులు




ప్రభుత్వ అందిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. పాఠశాల పరిసరాలు, మధ్యాహ్న భోజనం నాణ్యతలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ వహించాలని, విద్యార్థుల్లో ఉన్నత ప్రమాణాలు పెంచేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం యు. మీనా మాధురి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నేతలను కలిసిన పంచాయతీ కార్యదర్శి

పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 30 :
మండల పరిధిలోని కట్టమూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మజ్జి శ్రీనివాస్ సోమవారం కూటమి నాయకులను



మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల నిర్వహించిన సాధారణ బదిలీల్లో భాగంగా శ్రీనివాస్ కట్టమూరు గ్రామానికి బదిలీ అయిన విషయం విదితమే. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు, పంచాయితీ పాలకవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు అందరి సహకారంతో సమన్వయంతో కట్టమూరు పంచాయతీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పంచాయితీ పరిధిలో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# గిరిజనుల అభివృద్ధికి ఓ మెట్టు

## సబ్సిడీ విత్తనాల పంపిణీతో ఉత్సాహంలో రైతులు



రాజవొమ్మంగి, పెన్ పవర్ జూన్ 30
అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలోని కింద్రా, లాగరాయి పంచాయతీల పరిధిలో గల గిరిజన రైతుల కోసం వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా ఒక కీలక కార్యక్రమాన్ని నిర్వహించింది. మండల వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. ప్రభుత్వం అందించిన సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం ద్వారా వారి సాగు కార్యకలాపాలకు బలమైన తోడ్పాటు అందించింది. ఈ కార్యక్రమానికి



కన్వీనర్‌గా నాగరాజు వా శాంతి గారు వ్యవహరించారు. పిసా సంస్థకు చెందిన ఉపాధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొని సహకారం అందించారు. పంపిణీ అనంతరం పలువురు రైతులు స్పందిస్తూ %-% “ఇలాంటి కార్యక్రమాల వల్ల మాకు సాగు వ్యయభారం తగ్గుతోంది. మంచి విత్తనాలు సమయానికి లభించడం వల్ల ఖరీఫ్ సీజన్‌ను సమర్థవంతంగా ప్రారంభించగలుగుతున్నాం” అని ఆనందం వ్యక్తం చేశారు. విత్తనాల పంపిణీ పంచాయతీ సచివాలయం సమీపంలో ఏర్పాటుచేసిన వేదికపై ఘనంగా జరిగింది. రైతు సమాఖ్య ప్రతినిధులు, స్థానిక నాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం సజావుగా సాగింది. ఈ కార్యక్రమం ద్వారా:కింద్రా, లాగరాయి పంచాయతీలకు చెందిన 100 మందికి పైగా గిరిజన రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీసాగు అభివృద్ధిలో ప్రభుత్వ చొరవకు ప్రతిరూపంగా వ్యవసాయ శాఖ పాత్రపిసా ప్రతినిధుల సక్రియ భాగస్వామ్యంసాగు మౌలిక సదుపాయాలపై రైతుల ఆకాంక్షలు, అభిప్రాయాలుకన్వీనర్ నాగరాజు వా శాంతి గారు మాట్లాడుతూ %-% “రైతులకు ప్రోత్సాహం ఇచ్చే ఈ తరహా కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి బలమైన బేస్‌వర్క్ వలె నిలుస్తాయి. ప్రభుత్వం నిజమైన మద్దతుతో ముందుకు వస్తోంది” అని తెలిపారు. ఈ విధంగా గిరిజన రైతుల భరోసా నిలిచే కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలన్నది స్థానికుల ఆకాంక్షగా మారుతోంది.

# ధాన్యం సొమ్ములు చెల్లించాలి

పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 30 :
ధాన్యం బకాయి సొమ్ములను రైతులకు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ధాన్యం బకాయి సొమ్ములు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద వైయస్ఆర్సీపీ శ్రేణులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ధాన్యం విక్రయించిన సొమ్ములను చెల్లించకపోవడంతో సన్న, చిన్నకారు రైతులు, కౌలు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, సార్వా పంటకు పెట్టుబడుల కోసం ఆందోళనతో ఎదురుచూస్తున్నారన్నారు. ఆకుమడులకు, విత్తనాలు, ఎరువులు, ఇతర ఖర్చులకు చేతిలో చిల్లిగవ్వ లేక రైతులు తమకు రావలసిన సొమ్ములు కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి బాధాకరం అన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసి రెండు నెలలు కావస్తున్నా నేటికీ చెల్లించలేదని విమర్శించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో సొమ్ములు జమ చేస్తామని చెప్పిన ప్రభుత్వం రెండు నెలలు కావస్తున్నా జమ చేయకపోవడం దారుణమన్నారు. ఖరీఫ్ సాగు చేపట్టాలంటే పెట్టుబడి అవసరమని, రైతులకు బకాయిలు చెల్లించకపోతే ఖరీఫ్ సాగు ఎలా అని వారు ప్రశ్నించారు. తక్షణమే రైతులకు చెల్లించాల్సిన ధాన్యం బకాయి సొమ్ములను వారి వారి బ్యాంకు అకౌంట్లలో తక్షణమే జమ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వారు ఆర్డీవో కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు గవరసాన సూరిబాబు,గోపు మురళి, రంగనాథ శ్రీనివాసరావు, జీను వెంకటరమణ (జెవిఆర్), నల్లల గోవిందు, జ్యోతుల నాగేశ్వరావు, అధిక సంఖ్యలో వైఎస్సార్సీపీ శ్రేణులు పాల్గొన్నారు.



### ప్రజా సమస్యల పరిష్కారం కొరకు

# పిజిఆర్ఎస్ నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికు వినతి పత్రం అందజేసిన సామాజి కార్యకర్త యస్ డి నా సర్ పాషా

**టీ నర్సాపురం, పెన్ పవర్, జూన్ 30 :**
ప్రజా సమస్యల పరిష్కారం కొరకు టీ నర్సాపురంలో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికు పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చెర్రీ బాలరాజు కు ముఖ్య అతిథులుగా మరియు ఇతర ఉన్నతాధికారులు విశిష్ట అతిథులుగా కలెక్టర్ నేతృత్వంలో టీ.నరసాపురంలో పిజిఆర్ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని కోరుతూ సోమవారం నాడు ఏలూరు కలెక్టర్ కార్యాలయం నిర్వహించిన పీజీఆర్ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో టి నరసాపురం కి చెందిన సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా కలెక్టర్ వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీ నర్సాపురం మండల ప్రజలు అనేక దీర్ఘకాలిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని పరిష్కారం దిశగా టీ నర్సాపురం మండల కేంద్రంలో పి జి ఆర్ ఎస్ నిర్వహించాలని కోరారు, అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు చింతలపూడి టీ నర్సాపురం ప్రధాన రహదారి అభివృద్ధి చేయాలి,టీ నర్సాపురం బంధంచర్ల రోడ్డు సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయాలి మురుగునీటి కాలువలు నిర్మించాలి ,మక్కినవారిగూడెం, గండిగూడెం, లక్ష్మీపురం రోడ్లు, బొర్రంపాలెం రోడ్లు అభివృద్ధి చేయాలి , వర్షాకాలం ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా టీ నర్సాపురం ఎర్ర చెరువు ముంపు నివారణ చర్యలు చేపట్టాలి,టి నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి)లో పెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలి ఆసుపత్రి ఆవరణలో క్లీన్ అండ్ గ్రీన్ అమలు చేయాలి , టీ నర్సాపురం రోడ్ల మరమ్మతులు చేపట్టాలి, టీ నర్సాపురం రోడ్డులో చెత్త డంపింగ్ నివారించాలి ఈ కార్యక్రమంలో యస్ డి జమీలా బేగం పాల్గొన్నారు.

### ఎన్ని జన్మలెత్తినా ప్రత్తిపాడు

# నియోజకవర్గ ప్రజలు రుణం తీర్చుకోలేం

**- మా కుటుంబం పట్ల చూపిస్తున్న ఆదరణ అభిమానం మరువలేం - మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం**






**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 30:**
ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు దశాబ్దాల కాలంగా మా కుటుంబం పట్ల చూపిస్తున్న ఆదరణ, అభిమానం మరువలేనిదని, ఎన్ని జన్మలెత్తినా నియోజకవర్గ ప్రజలు ఋణం తీర్చుకోలేమని మాజీ మంత్రి, రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం అన్నారు. సోమవారం రౌతులపూడి గ్రామంలో వాసిరెడ్డి దేవుళ్ళు, ఐస్‌లను ముద్రగడ పద్మనాభం,ఆయన తనయుడు ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబుతో కలసి మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాజవరం గ్రామంలో వైసీపీ నేత సోమరౌతు తిరుమల వెంకన్న దొర నివాసంలో ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబును వైసిపి కార్యకర్తలు, నాయకులు అభిమానులు కలిశారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులతోనే నా తండ్రితోపాటు, నేను రాజకీయంగా ఎంతో ఉన్నత స్థానాలకు వెళ్లడం జరిగిందన్నారు. నా కుటుంబానికి గుర్తింపు ఇచ్చి ఉన్నత స్థాయికి చేర్చిన నియోజకవర్గం ప్రజల రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేమని అన్నారు. నా తండ్రిని, నన్ను ఎలా ఆదరించారో,నా కుమారుడు గిరిబాబును కూడా ఆదరించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలను కోరారు. అలాగే రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఈ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ములగపూడిలో మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ అంకంరెడ్డి సతీష్ నివాసంలో ముద్రగడ కార్యకర్తలను అభిమానులను కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి, జడ్పిటిసి గొల్లు దివానం, వాసిరెడ్డి జమీల్, కాకి నాని, వైస్ ఎంపీపీ సాయి, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# మహా భక్తుడు హాథిరామ్ బావాజీ 596వ జయంతి వేడుకలు

### బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో...





**టీ నర్సాపురం, పెన్ పవర్, జూన్ 30 :**
కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పెద్ద తిరుపతి దేవాలయంను అభివృద్ధి చేసిన మహా భక్తుడు హాథిరామ్ బావాజీ 596వ జయంతి సందర్భంగా బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో కృష్ణాపురం గ్రామం లోని సంత్ సేవాలాల్ దేవాలయం దగ్గర భోగ్ భండారో కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారా జాతికి ఆధ్యాత్మిక బాటలు వేసి ధర్మ మార్గంలో నడిపించిన మహనీయుడు హాథిరామ్ బావాజీ అన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామికి బాలాజీ అని పేరుపెట్టినవాడు, ఏడుకొండలవాడితో వైకుంఠపాళి ఆట ఆడి ఓడించినవాడు, తననిజాయితీని నిరూపించుకుని కొండ పైనే జీవ సమాధి అయిన మహా భక్తుడు హాథిరామ్ బావాజీ అని అన్నారు. సంఘ కోశాధికారి ధరావత్ రవి మాట్లాడుతూ వైకుంఠవాసి భక్తి మార్గాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రపంచం లోనే ఉన్నతమైన దైవంగా నిలపడంలో కృషి చేసిన హాథిరామ్ అని అతనికి చిన్న తిరుపతిలో విగ్రహం లేదా మఠంను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాములు, జరభల విజయ్ కుమార్,జరబల కృష్ణ ప్రసాద్. ధరావత్ సోమేశ్వరావు. జరబల రామకృష్ణ, జరభల భాజ, భూక్యా శ్రీను, భూక్యా వెంకటనారాయణ. జరబలకిషోర్. తదితరులు పాల్గొన్నారు.

### జూలై 2 తేదీన జరగబోవు

# ధర్నాను జయప్రదం చేయండి

### - సి.పి.ఎం పార్టీ మండల కమిటీ నాయకులు

**వి.ఆర్.పురం పెన్.పవర్.జూన్.30**
పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోరుతూ మండలంలోని రేఖపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద జూలై 2 వ.తారీకున సి.పి.ఎం.పార్టీ ఆధ్వర్యంలో జరగబోవు ధర్నాను నిర్వాసితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సి.పి.ఎం.పార్టీ మండల కమిటీ ఒక ప్రకటనలో కోరారు. సి.పి.ఎం.పార్టీ కార్యాలయంలో కారం సుందరయ్య అధ్యక్షతన జరిగిన మండల స్థాయి సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి అని 41:15 ఏ గ్రామాల లోని నిర్వాసితులకు నేటికీ ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ పూర్తి స్థాయిలో ఇవ్వలేదని, భూనష్ట పరిహారం చెల్లించలేదని, పునరావాస కాలనీలో కల్పించాల్సిన సదుపాయాలు కల్పించకుండా వరదల పేరుతో తరలి వెళ్లాలని చెప్పడం దారుణమని,చట్ట విరుద్ధమైన పనులు చేస్తే సి..పి..ఎం చూస్తూ ఊరుకోదని అన్నారు.13 సంవత్సరాల క్రితం భూములు మునుగుతాయని నోటిఫికేషన్ ఇచ్చి నేటికీ భూములు ఇవ్వకుండా ముంపులో చూపిస్తూ విత్తనాలు ఇవ్వకుండా పంటను కొనుగోలు చేయం అని చెప్పడం.... ఈ క్రాఫ్ చేయకుండా రైతు భరోసా అన్నదాత సుఖీభవ పథకం వర్తింప చేయకుండా రైతులను తీవ్ర అన్యాయం చేయడం దారుణమని తక్షణమే విత్తనాలు పంపిణీ చేయాలని,పండించిన పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వారి పరిస్థితి అలా ఉంటే ప్రయారిటీ గ్రామాల నిర్వాసితుల పరిస్థితి ఏమిటో గందరగోళంగానే ఉన్నదని,సకాలంలో పంటలు వేసి పండించలేక పునరావాస కల్పన నష్టపరిహారం సకాలంలో అందక నిర్వాసితులు నిస్సహాయ స్థితిలో ఉన్నారని వారు తెలిపారు.ఎప్పుడు పూర్తి అవుతుందో ఎప్పుడు పునరావాసం కల్పిస్తారో తెలియకుండానే కటాఫ్,తేదీలు ప్రకటించి18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను అనాథలుగా ఈ పాలక ప్రభుత్వాలు మారుతున్నాయని అందుకే సి.పి.ఎం.ఆధ్వర్యంలో ఈ ధర్నా కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో చేపడుతున్నామని పోరాడితే పోయేదేమీ లేదు మన సమస్యలు పరిష్కారం తప్ప అని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు,మండల ఎం పి పి కారం లక్ష్మి,నాయకులు కారం సుందరయ్య,ఎం.పి.టి.సి.పూనెం ప్రదీప్ కుమార్, పొడియం శ్రీరామ్మూర్తి, వడ్లాది రమేష్,తోడం రాజు, గుండిపూడి లక్ష్మణ్ రావు, కమ్మచిచ్చు సత్యనారాయణ, పులి బొజ్జి,సీరపు తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

# యమలోకానికి దారి

**టీ నర్సాపురం, పెన్ పవర్,జూన్ 30:**
బొర్రంపాలెంనుండీ జంగారెడ్డిగూడెం వెళ్లే రహదారిలో ప్రతినిత్యం వందల సంఖ్యలో ప్రయాణం చేసే వాహనదారులకు పాదాచారులకు రోడ్లు గుంతల మాయంగా ఉండటంతో వాహనదారులు ప్రయాణం చేయాలంటే ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని వెళ్తున్నామని వాహనదారులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా కానీ రహదారులను మరమ్మతులు





కూడా నోచుకోవట్లేదని కొన్నేళ్లగా ఈ రహదారిపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నామని, యామలోకానికి దారి చూపుతున్న రోడ్లు లని అన్నారు. గత కొన్ని రోజుల క్రితం వాహనాలు తిరగబడి ప్రాణాపృస్థితి నుంచి బయటపడ్డారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు నాయకులు రహదారులను మరమ్మత్తులు చేయవలసిందిగా పలువురు వాహనదారులు, పాదాచారులు గ్రామస్తులు కోరారు.

### బ్లెసన్ కుటుంబ సభ్యులను

# పరామర్శించిన ఎమ్మెల్యే బండారు

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 30**
ఇటీవల కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ కుటుంబ సభ్యులను సోమవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు. ఆలమూరులో కానిస్టేబుల్ బ్లెసన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో కొద్దిసేపు చర్చించారు.కుటుంబానికి రేషన్ కార్డు తో పాటు అవుట్ సైడ్ తదితరుల అంశాలను కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బండారు దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాలపై స్థానిక తాసిల్దార్ ప్రకాష్ బాబు తో చర్చించి వారికి న్యాయం చేయాలని ఆయన సూచించారు అనంతరం మీ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చి రూ.50వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్ ఎఎస్ ఐ సూర్యచంద్రరావు, తాసిల్దార్ ప్రకాష్ బాబు తో పాటు ఆలమూరు మండల టిడిపి అధ్యక్షుడు ఈదల సత్తిబాబు తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మురుగునీరు తరలింపుకు మార్గం ఏర్పాటు చేస్తాం

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 30**
స్థానిక ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి (సీహెచ్‌సీ)లో రోజుల తరబడి నిల్వ ఉంటున్న మురుగునీరును గ్రామ పంచాయతీకి డ్రైనేజీకి తరలించే ఏర్పాటు చేస్తానని ఎంపీడీఓ ఏ రాజు అన్నారు. కొత్తపేట ఆర్‌డీఓ పి.శ్రీకర్ ఆదేశాల మేరకు ఎంపీడీఓ రాజు సోమవారం స్థానిక సీహెచ్‌సీని పరిశీలించారు. ఆస్పత్రులో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వైద్యాధికారులు అభిలాష్, మనుదీప్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నేలపూడి లావణ్య, కార్యదర్శి కె.మోక్షాంజలితో చర్చించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో మురుగునీరు తరలించేందుకు తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. అలాగే ఆస్పత్రిలో వ్యర్థాలను నిల్వ చేసి ఒకేసారి తరలించే విధంగా చెత్తకుండీలను ఏర్పాటు చేస్తామని వారు ఎంపీడీఓ రాజుకు తెలిపారు.



# అవసరమైతే వేరే రాష్ట్రాల్లోని ఫోన్లు ట్యాప్ చేసేలా కేంద్రం ప్లానింగ్?



**హైదరాబాద్ పెన్ పవర్:** పెద్ద ఎత్తున చర్చకు దారి తీసే ఒక అంశాన్ని కేంద్రంలోని మోడీ సర్కారు తెర మీదకు తీసుకొచ్చింది. ఇప్పటికే తెలంగాణలో బీఆర్ఎస్ సర్కారు హయాంలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతంపై రచ్చ నడుస్తున్న వేళ.. ఫోన్ ట్యాపింగ్ అంశంపై కేంద్రం కొత్త ముసాయిదాను ప్రతిపాదించింది. ఇప్పటివరకు రాష్ట్రంలోని వ్యక్తులు.. సంస్థల ఫోన్లను ట్యాప్ చేసే అధికారం (కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే) ఉన్న సంగతి తెలిసిందే. అందుకు భిన్నంగా రాష్ట్రం వెలుపల ఉన్న వ్యక్తుల ఫోన్లను కూడా ట్యాప్ చేసేందుకు వీలుగా రాష్ట్రాలకు కొత్త అధికారాలు దఖల పరుస్తూ కొత్త నిబంధనను ప్రతిపాదించింది.ఇందులో భాగంగా చట్టబద్ధమైన ట్యాపింగ్ నకు నిబంధనలు.. జాగ్రత్తలకు సంబంధించి టెలికమ్యూనికేషన్స్ నిబంధనలు 2024లో మార్పుల్ని పేర్కొంటూ కేంద్రంలోని కమ్యూనికేషన్ల శాఖ ముసాయిదా ప్రకటనను వెలువరించింది. ఇందులో రూల్ 2(సి) కింద ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ పరిధిలో అయితే కేంద్ర హెూం శాఖ కార్యదర్శి.. రాష్ట్ర పరిధిలో అయితే రాష్ట్ర హెూం శాఖ కార్యదర్శికి ఫోన్ ట్యాపింగ్నకు అనుమతి ఇచ్చే అవకాశం ఉంది.దీనికి అదనంగా మరోరూల్ ను జోడించారు. ఇందులో ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం తన ప్రాదేశిక సరిహద్దుల బయట ఉన్న వ్యక్తుల ఫోన్లను కేంద్రం అనుమతితో ట్యాప్ చేయొచ్చు. అయితే సదరు రాష్ట్ర హెూం శాఖ కార్యదర్శి నుంచి వచ్చే వినతి ఆధారంగా కేంద్ర హెూంశాఖ కార్యదర్శి అనుమతి ఇచ్చేందుకు వీలుగా అవకాశాన్ని కల్పించారు. దీనిపై ఉన్న అభ్యంతరాలు.. అభిప్రాయాలను నెల లోపు అందజేయాలని కేంద్రం కోరింది.అయితే.. ఇతర రాష్ట్రాల్లోని వ్యక్తుల ఫోన్లను ట్యాప్ చేయటానికి ఎప్పుడు అనుమతిస్తారన్న దానిపైనా కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ప్రజా భద్రత.. ప్రజా అత్యవసర పరిస్థితి.. ప్రజా ప్రయోజనాల భద్రతకు సంబంధించిన అంశాల మీద కేంద్రం నుంచి రాష్ట్రం ట్యాపింగ్ నకు అనుమతి తీసుకోవచ్చు. దేశ రక్షణ.. జాతీయ భద్రత.. విదేశాలతో స్నేహపూర్వక సంబంధాలు.. శాంతిభద్రతల ప్రయోజనాల్ని కాపాడేందుకు వీలుగా.. ఏదైనా నేరాన్ని ముందుగా ఆరికట్టటానికి వీలుగా ఫోన్ల ట్యాపింగ్ చేసే వీలుంది.ఇక.. కేంద్రం తెర మీదకు తీసుకొచ్చిన ఈ ముసాయిదాపై తమ అభిప్రాయాల్ని వెల్లడించాలన్న ఆసక్తి ఉన్న వారు.. జాయింట్ సెక్రటరీ (టెలికాం), టెలి కమ్యూనికేషన్స్ డిపార్ట్ మెంట్, కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, సంచార్ భవన్, 20 అశోకా రోడ్, న్యూఢిల్లీ 110 001. అయితే.. అభిప్రాయాల్ని నెల రోజుల్లోపు పంపించాల్సి ఉంటుంది.

# ఏకైక- హ్యాట్రిక్ ఎమ్మెల్యే.. రాజాసింగ్ దారెటు.. కాంగ్రెస్-బీఆర్ఎస్?



**హైదరాబాద్ పెన్ పవర్:** 2014లో తెలంగాణలో గెలిచిన ఐదుగురు బీజేపీ ఎమ్మెల్యేల్లో ఒకరైన రాజాసింగ్.. ఇప్పుడు ఆ పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణలో 2018లో గెలిచిన ఏకైక బీజేపీ శాసనసభ్యుడైన రాజాసింగ్ ఇప్పుడు కమలం పార్టీకి దూరమయ్యారు. మరి ఆయన దారులు ఎటు...?2023లో 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు గెలుపొందగా.. వారిలో రాజాసింగ్ ఒకరు. మిగతావారికంటే ఈయన భిన్నం.. ఎందుకంటే హ్యాట్రిక్ ఎమ్మెల్యే. బహుశా తెలుగు రాష్ట్రాల్లో హ్యాట్రిక్ కొట్టిన బీజేపీ ఎమ్మెల్యే ఈయనేనేమో...? లేదా ఆ ఒకరిద్దరిలో రాజాసింగ్ ఒకరేమో?పాతబస్తీలో గోషామహల్ నుంచి మూడోసారి గెలిచిన రాజాసింగ్ బీజేపీకి రామ్ రామ్ చెప్పారు. మజ్లిస్ పార్టీకి పట్టున్న ఈ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తూ వస్తున్న రాజాసింగ్ మరిప్పుడు ఏం చేస్తారు? స్వతంత్ర ఎమ్మెల్యేగా ఉంటారా? లేక బీఆర్ఎస్ లో చేరుతారా? అధికార కాంగ్రెస్ వైపు మొగ్గుతారా? అనేది ఆసక్తికరంగా మారింది.రెండేళ్ల కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాజాసింగ్ బీజేపీ శాసనసభా పక్ష నేత పదవిని ఆశించారు. కానీ, కొన్ని అంశాల ప్రాతిపదికన ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఇచ్చారు. బీజేపీలో కేంద్ర మంత్రి బండి సంజయ్ అండదండలు ఉన్నప్పటికీ రాజాసింగ్ కు నిరాశ తప్పలేదు. అప్పటినుంచి పార్టీతో ఆయన అంటీముట్టనట్లు ఉంటున్నారు. విమర్శలు కూడా చేస్తున్నారు. లోక్ సభ ఎన్నికల్లో ప్రచారం కూడా చేయలేదు. హైదరాబాద్ నియోజకవర్గంలో మహిళను నిలిపినా మద్దతు కూడా ప్రకటించలేదు.రాజాసింగ్ వ్యాఖ్యలను బట్టి చూస్తుంటే ఆయన తెలంగాణలో అధికార పార్టీ కాంగ్రెస్ కు దగ్గరవుతున్నారా? అనిపిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డిని పలుసార్లు ప్రశంసించారు. మరోవైపు రాజాసింగ్ బీఆర్ఎస్ వైపు మొగ్గడానికి అవకాశం తక్కువే. ఆ పార్టీకి రాజాసింగ్ దూరం అన్నట్లుగానే ఉంటుంది వ్యవహార శైలి.

ఈ రెండూ కూడా కాకుండా రాజాసింగ్ బీజేపీలోనే కొనసాగే చాన్సులు ఎక్కువ. ఆయనపై ఇప్పటికే పలు వివాదాస్పద వ్యాఖ్యల కేసులు ఉన్నాయి. అందులోనూ పాతబస్తీలో నెగ్గాలంటే రాజాసింగ్ కు బీజేపీ వంటి పార్టీనే అవసరం. అటు బీజేపీకి కూడా రాజాసింగ్ ను వదులుకునే ఉద్దేశం ఉండదు. కాబట్టి ఆయనను బుజ్జగించి పార్టీలోనే కొనసాగించే అవకాశాలే అధికం.

## లవ్ మ్యారేజ్ చేసుకుందని మనమడ్ని దత్తత ఇచ్చేసిన తాత



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇష్టం లేని ప్రేమ పెళ్లి చేసుకుందన్న కోపంతో కూతురు బిడ్డ విషయంలో ఒక తండ్రి వ్యవహరించిన తీరు షాకింగ్ గా మారింది. విశాఖపట్నంలో చోటు చేసుకున్న ఈ ఉదంతం నగర పోలీస్ కమిషనర్ వద్దకు వెళ్లటం.. ఆ వెంటనే స్పందించిన ఆయన.. చిన్నారి ఆచూకీ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టీం పుణ్యమా అని.. మూడు గంటల్లోనే దొరికేశాడు. ఇంతకూ అసలేం జరిగిందన్న విషయంలోకి వెళితే..

అరకు ప్రాంతానికి చెందిన 23 ఏళ్ల దివ్య స్వరూప తమ ప్రాంతానికే చెందిన జాన్ బాబును ప్రేమించింది. తండ్రికి ఇష్టం లేకున్నా ప్రేమ పెళ్లి చేసుకుంది. వీరి పెళ్లిని మొదట్నించి వ్యతిరేకిస్తున్న దివ్య తండ్రి. పి.శుక్ర..వారిద్దరిని విడదీయటానికి చాలానే ప్రయత్నాలు చేశారు. మొత్తానికి ఆయన పథకాలు ఫలించాయి. మనస్పర్థలతో వారిద్దరూ విడివిడిగా ఉంటున్నారు. అదే సమయానికి దివ్య స్వరూప ప్రెగ్నెంట్ అయ్యింది. డెలివరీ కోసం తండ్రి వద్దకు వచ్చింది. విశాఖలోని కేజీహెచ్ లో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే.. పుట్టిన వెంటనే పచ్చ కామెర్లు రావటంతో ఆసుపత్రిలోనే ఉంచానని.. అక్కడే వైద్యం చేయిస్తున్నట్లుగా చెప్పాడు. పలు పత్రాల మీద కుమార్తెతో సంతకాలు తీసుకున్నాడు. మరోవైపు.. పుట్టిన మగబిడ్డను తల్లికి తెలీకుండానే వేరు వారికి దత్తత పేరుతో ఇచ్చేసాడు.పిల్లాడు పుట్టి రెండు నెలలు అవుతున్నా.. ఆచూకీ లేకపోవటం.. తండ్రి ఏదో ఒక మాట చెప్పటంతో తన బిడ్డ ఆచూకీ కోసం ఆమె విశాఖలోని కంచరపాలెం పోలీసులకు.. అనంతరం నగర కమిషనర్ శంకబ్రత బాగ్చీకి కంప్లైంట్ చేశారు. పీసీ ఆదేశాలతో ఇన్ ఛార్జ్ సీఐ రవికుమార్ ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. మూడు గంటల విచారణలోనే రెండు నెలలుగా కనిపించకుండా పోయిన పసికందును పోలీసులు ట్రేస్ చేశారు.అనంతరం చిన్నారిని హెూంకు తరలించి.. కేసును విచారిస్తున్నారు.

# అనంత్ అంబానీ నెల జీతం ఎంత?



**హైదరాబాద్ పెన్ పవర్:** వేలాది కోట్ల ఆస్తిపరుడికి వారి కంపెనీలో ఇచ్చే జీతం ఎంత? అందునా భారతదేశ కుబేరుడైన రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ చిన్న కొడుకు అనంత్ అంబానీకి ఇచ్చే జీతం లెక్కలు తాజాగా వెలుగు చూశాయి. దీంతో.. అతడి వార్షిక వేతనాల లెక్కల్ని తెలుసుకునేందుకు ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. ముకేశ్ అంబానీ చిన్న కొడుకు అనంత్ అంబానీ రిలయన్స్ ఇండస్ట్రీకి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా ఎన్నికైన సంగతి తెలిసిందే.తాజాగా బయటకు వచ్చిన అధికారిక పత్రాల్లోని సమాచారం ప్రకారం అనంత్ అంబానీ వార్షిక వేతనం రూ.10-20 కోట్ల మధ్యలో ఉండొచ్చని కంపెనీ వాటాదారులకు ఇచ్చిన నోటీసులో దీనికి సంబంధించిన వివరాల్ని వెల్లడించారు. అనంత్ అంబానీ ప్రస్తుతం రిలయన్స్ ఇంధన వ్యాపార బాధ్యతల్ని చూసుకుంటున్నారు.అంతేకాదు.. రిలయన్స్ గ్రూపు నిర్వహించే దాతృత్వ కార్యక్రమాలకు డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. రిలయన్స్ జియో ప్లాట్ ఫామ్స్.. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ బోర్డుల్లోనూ సభ్యుడిగా ఉన్న అనంత్ కు లభించే వార్షిక ఆదాయం లెక్కలు చూస్తే కనిష్ఠంగా నెలకు కోటి రూపాయిల కంటే తక్కువగా.. గరిష్ఠంగా రూ.2 కోట్ల కంటే తక్కువ ఉండటం గమనార్హం.తన వారసత్వ ప్లానింగ్ లో భాగంగా ముకేశ్ అంబానీ తన ముగ్గురు పిల్లలు ఆకాశ్.. ఈశా.. అనంత్ లను 2023లోనే ఆర్ఐఎల్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా నియమించారు. అయితే.. ఈ హెూదాలో వీరికి ఎలాంటి జీతాలు ఇవ్వరు. బోర్డు సమావేశాలకు హాజరైనందుకు మాత్రం 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.4 లక్షలు చొప్పున.. లాభాలపై కమిషన్ కింద ఒక్కొరికి రూ.97 లక్షలు చెల్లించారు.ఇక.. అనంత్ విషయానికి వస్తే సంసథ ఈడీగా ఈ ఏప్రిల్ లో నియమితులయ్యారు. ఈ హెూదాలో మాత్రం జీతభత్యాల్ని పొందుతారు. అంతేకాదు తన భార్యకు.. సహాయకులకు అయ్యే ప్రయాణ ఖర్చులతో పాటు.. ఆహారం.. వసతి ఖర్చుల్ని కూడా రీపే చేస్తారు. కంపెనీ వ్యాపారానికి కారు ఏర్పాట్లు.. నివాసంలోని కమ్యూనికేషన్లకు అయ్యే ఖర్చుల్ని కూడా కంపెనీ తిరిగి చెల్లిస్తుంది. భద్రతతో పాటు.. వైద్య చికిత్సలకు అవసరమయ్యే ఖర్చుల్ని కూడా కంపెనీనే భరిస్తుంది. దీంతో పాటు నికర లాభం ఆధారంగా వేతనం పొందే వెసులుబాటు ఉంది.

# కోల్ కతా గ్యాంగ్ రేలిప్.. సంచలన విషయాలు వెల్లడించిన పోలీసుల!




**హైదరాబాద్ పెన్ పవర్:** సౌత్ కోల్ కతా లా కాలేజీలో విద్యార్థిని (24) పై ఓ పూర్వ విద్యార్థి, ఇద్దరు సీనియర్ విద్యార్థులు కలిసి క్యాపస్ లోనే అత్యాచారం చేసిన ఘటన తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. అదే రాష్ట్రంలో గత ఏడాది ఆర్జీ కర్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటన తర్వాత జరిగిన ఈ సంఘటన దిగ్భ్రాంతి కలిగించింది. దీనిపై పోలీసులు సంచలన విషయాలు వెల్లడించారు.అవును.. సౌత్ కోల్ కతా లా కాలేజీలో విద్యార్థినిపై జరిగిన గ్యాంగ్ రేపు తీవ్ర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. ఈ కేసులో సెక్యూరిటీ గార్డు సహా నలుగురిని అదుపులోకి తీసుకున్నారు! ఈ సందర్భంగా పోలీసులు పలు కీలక విషయాలు వెల్లడించారు.ఇందులో భాగంగా... ఈ కేసులో అరెస్టైన ముగ్గురు నిందితులు పక్కా ప్లాన్ ప్రకారమే న్యాయ విద్యార్థినిపై అత్యాలిచారానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. ముందు నుంచే విద్యార్థినులను వేధించిన చరిత్ర వారికి ఉందని వెల్లడించారు. పలు సందర్భాల్లో రికార్డు చేసిన దృశ్యాలతో విద్యార్థులను బ్లాక్ మెయిల్ చేసేవారని తెలిపారు.ఈ క్రమంలోనే వీరి చేతిలో అత్యాలిచారానికి గురైన విద్యార్థినిని కాలేజీలోకి అడుగుపెట్టిన తొలి రోజే వేధించారని.. ఆమెపై అత్యాచారానికి ముందు కూడా లైంగికంగా వేధిస్తూ రికార్డు చేసిన దృశ్యాలతో బ్లాక్ మెయిల్ చేయాలని ప్లాన్ చేశారని తెలిపారు! ఈ నేపథ్యంలో.. అత్యాచారానికి సంబంధించిన వీడియోలు ఎవరికైనా షేర్ చేశారా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

దీనికోసం.. ముగ్గురు నిందితుల ఫోన్ లను ఇప్పటికే స్వాధీనం చేసుకొన్నామని చెప్పిన పోలీసులు.. నిందితుల ఇళ్లల్లోనూ సోదాలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇదే సమయంలో... స్టూడెంట్స్ యూనియన్ రూమ్, వాష్ రూమ్, గార్డ్స్ రూమ్ నుంచి ఈ ఘటనకు సంబంధించి కీలక ఆధారాలను సేకరించినట్లు తెలిపారు.కాగా... విద్యార్థినికి ఇప్పటికే వైద్య పరీక్షలు నిర్వహించగా.. అందులో ఆమెపై గ్యాంగ్ రేలిప్ జరిగినట్లు నిర్ధారణ అయ్యిందనే సంగతి తెలిసిందే! ఈ సందర్భంగా.. బాధితురాలి వ్యక్తిగత అవయవాలను గాయపరిచారని.. మెడ చుట్టూ, ఛాతీపై పంటి గాట్లు, గోళ్లతో గీరిన గాయాలయ్యాయని చెబుతున్నారు!

మరోవైపు ఈ కేసులో ప్రధాన నిందితుడిగా చెబుతోన్న మోనోజిత్ మిశ్ర (31) అకృత్యాల గురించి పలువురు జూనియర్ విద్యార్థులు పోలీసులకు కీలక విషయాలు వెల్లడించినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా.. తనను పెళ్లి చేసుకుంటావా అంటూ ప్రతి అమ్మాయితో మాటలు కలిపేవాడని.. ఈ క్రమంలోనే అత్యాచారానికి గురైన యువతిని అలానే వేధించేవాడని తెలిపారు.

# సిగాచీ పరిశ్రమలో పేలుడు ఘటనలో పధ్నాలుగుకు పెరిగిన మృతుల సంఖ్య

**హైదరాబాద్ పెన్ పవర్:** సంగారెడ్డి జిల్లా పాశమైలారం రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలిన ఘటనలో పధ్నాలుగు మంది మరణించారు. మరో 26 మందికి తీవ్రగాయాలయ్యాయి. మృతుల్లో సిగాచీ కంపెనీ మేనేజర్ కూడా ఉన్నారు. వీరిలో పన్నెండు మంది పరిస్థితి విషమంగా ఉందని చెబుతున్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో ఇంకా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది. ఇంకా కొందరు కార్మికులు భవనాల శిధిలాల కింద చిక్కుకుని ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఉదయం 9.30 గంటల ప్రాంతలో ఈ ప్రమాదం జరగ్గా వెంటనే అగ్నిమాపకసిబ్బంది తో పాటు అన్నిశాఖల అధికారులు వచ్చి సహాయక చర్యలుప్రారంభించారు. అయితే ప్రమాదం జరగడానికి గల కారణాలను కూడా పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**కుటుంబ సభ్యుల ఆందోళన...**

మరొక వైపు సిగాచి పరిశ్రమవద్ద ఉద్రిక్తత నెలకొంది. పరిశ్రమ లోపలికి వెళ్లేందుకు కార్మికుల కుటుంబ సభ్యులు ప్రయత్నించారు. కానీ పోలీసులు ఎవరిని వెళ్లనివ్వడంలేదు. తమ వారి ఆచూకీ చెప్పాలని వారు డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాయపడిన వారిని ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలోమొత్తం 108మంది కార్మికులు విధుల్లో ఉన్నట్లు అక్కడ సిబ్బంది చెబుతున్నారు. ఇంకా కొందరిమంది పరిశ్రమలోపల చిక్కుకుపోయి ఉన్నారు. సిగాచీ రసాయన పరిశ్రమలో రాయాక్టర్ ఒక్కసారిగా పేలడంతో దాదాపు ఐదు నుంచి ఆరు కిలోమీటర్ల వరకూ పేలుడు శబ్దం వినిపించింది.




**మరో పన్నెండుమంది పరిస్థితి ఆందోళనకరం...**

పరిశ్రమలో జరిగిన పేలుడు కారణంగా అక్కడికక్కడే ఐదుగురు మరణించగా మరో తొమ్మిదిమంది గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మరణించారని అధికారులు తెలిపారు. పేలుడు ధాటికి వంద మీటర్ల దూరంలో కార్మికులు పడిపోయారు. రియాక్టర్ ఉన్న భవనం కూడా కూలిపోవడంతో పెద్ద ప్రమాదమే సంభవించింది. మృతదేహాలన్నీకాలిపోవడంతో గుర్తించేందుకు ఫోరెన్సిక్ నిపుణులు ఆసుపత్రికి చేరుకున్నారు. మార్చురీకి చేరుకున్న ఫోరెన్సిక్ నిపుణులు మృతదేహాలను గుర్తించే పనిలో పడ్డారు. మృతులు ఎక్కువ మంది ఒడిశా,బీహార్ కు చెందిన కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. గాయపడిన వారందరికీ మెరుగైన వైద్య సౌకర్యాన్ని అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. మంత్రుల బృందం కూడా ఘటన స్థలాన్నిపరిశీలించింది. ప్రభుత్వం కార్మికుల కుటుంబాలను ఆదుకుంటుందని చెప్పారు.

# ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డుపై జైస్వాల్ కన్ను..

## 97 పరుగుల దూరంలో యువ సంచలనం!

- టెస్టుల్లో అత్యంత వేగంగా 2000 పరుగుల రికార్డుకు చేరువలో జైస్వాల్
- ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డును బద్దలు కొట్టేందుకు గొప్ప అవకాశం
- 40 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించిన దిగ్గజాలు
- ప్రస్తుతం 38 ఇన్నింగ్స్‌లలో 1903 పరుగులు చేసిన యశస్వి
- రికార్డు బ్రేక్ చేయాలంటే మరో 97 పరుగులు అవసరం
- ఇంగ్లాండ్‌తో రెండో టెస్టులో ఈ ఫీట్ అందుకునే ఛాన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా యువ సంచలనం, ఓపెనర్ యశస్వి జైస్వాల్ టెస్టు క్రికెట్‌లో ఓ అరుదైన రికార్డుకు అత్యంత చేరువలో ఉన్నాడు. భారత క్రికెట్ దిగ్గజాలైన రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్‌ల పేరిట ఉన్న ప్రతిష్ఠాత్మక రికార్డును బద్దలు కొట్టేందుకు సిద్ధమయ్యాడు. టెస్టు ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 2వేల పరుగులు పూర్తిచేసిన భారత బ్యాటర్‌గా నిలిచే సువర్ణావకాశం అతడి ముందు నిలిచింది.ప్రస్తుతం ఈ రికార్డు ద్రవిడ్, సెహ్వాగ్‌ల పేరిట సంయుక్తంగా ఉంది. వీరిద్దరూ తమ కెరీర్‌లో 40 ఇన్నింగ్స్‌లలో 2000 పరుగుల మైలురాయిని చేరుకున్నారు. 1999లో న్యూజిలాండ్‌పై ద్రవిడ్ ఈ ఘనత సాధించగా, 2004లో ఆస్ట్రేలియాపై సెహ్వాగ్ దీనిని అందుకున్నాడు. అయితే, 2023 జులైలో వెస్టిండీస్‌పై అరంగేట్రం చేసిన యశస్వి జైస్వాల్ కేవలం 38 టెస్టు ఇన్నింగ్స్‌లలోనే 52.86 సగటుతో 1,903 పరుగులు సాధించి అద్భుత ఫామ్‌లో ఉన్నాడు.ఈ నేపథ్యంలో జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరగనున్న రెండో టెస్టు మ్యాచ్ జైస్వాల్‌కు కీలకం కానుంది. ఈ మ్యాచ్‌లో అతను మరో 97 పరుగులు చేయగలిగితే, కేవలం 39 ఇన్నింగ్స్‌లలోనే 2,000 పరుగుల మార్క్‌ను అందుకుంటాడు. తద్వారా ద్రవిడ్, సెహ్వాగ్‌లను వెనక్కి నెట్టి సరికొత్త చరిత్ర సృష్టిస్తాడు.ఇటీవల

లీడ్స్‌లోని హెడింగ్లీలో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో జైస్వాల్ అద్భుతంగా రాణించాడు. 159 బంతుల్లో 16 ఫోర్లు, 6 సిక్సర్లతో 101 పరుగులు చేసి శతకంతో కదం తొక్కాడు. అయితే, రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం కేవలం 4 పరుగులకే ఔటై నిరాశపరిచాడు. ఈ నేపథ్యంలో రెండో టెస్టులో నిలకడగా ఆడి ఈ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంటాడని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# 8 నెలలకే మార్చేశారు.. పాకిస్థాన్ టెస్ట్ జట్టుకు కొత్త కోచ్



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ అభిమానులకు ఇదేం కొత్త విషయం కాకపోవచ్చు. సిరీస్ ఓడిన ప్రతిసారి పాకిస్తాన్ క్రికెట్‌లో ఇలాంటి ఘటనలు సదా మామూలే. పాక్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఓటములకు బాధ్యులైన ఆటగాళ్లను తప్పించాల్సింది పోయి కోచ్‌లను మారుస్తూ ఉంటుంది. ఇప్పుడు మరోసారి అలాంటిదే జరిగింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ 2025-27 కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తమ టెస్ట్ జట్టుకు కొత్త కోచ్ ను నియమించింది.పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (%లాజదీ%) సోమవారం (జూన్ 30) పాక్ రెడ్-బాల్ జట్టుకు ప్రధాన కోచ్‌గా మాజీ ఆల్ రౌండర్ అజార్ మహమూద్‌ను నియమిస్తూ కీలక ప్రకటన చేసింది. ఆస్ట్రేలియా చేతిలో టీ20 సిరీస్ కోల్పోయిన గంటల వ్యవధిలోనే ఆ జట్టు ప్రధాన కోచ్ జేసన్ గిలెస్పీపై వేటు వేసింది. గిలెస్పీ స్థానంలో గత ఏడాది నవంబర్ లో ని పాక్ క్రికెట్ బోర్డు ఆ జట్టు మాజీ బౌలర్ ఆకిబ్ జావేద్‌ను నియమించగా.. 8 నెలల తర్వాత జావేద్ స్థానంలో తాజాగా ఆల్ రౌండర్ అజార్ మహమూద్‌ను తీసుకొచ్చి ఆశ్చర్యపరించింది.2016 నుంచి 2019 మధ్య పాకిస్తాన్ బౌలింగ్ కోచ్‌గా పనిచేసిన అనుభవం మహమూద్ కు ఉంది. 2023లో న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అతను స్టాండ్-ఇన్ హెడ్ కోచ్‌గా కూడా పనిచేశాడు. పాక్ డొమెస్టిక్ క్రికెట్ లో కరాచీ కింగ్స్, ముల్తాన్ సుల్తాన్స్‌ల జట్లకు బౌలింగ్ కోచ్‌గా.. ఇస్లామాబాద్ యునైటెడ్‌కు ప్రధాన కోచ్‌గా పని చేసిన అనుభవం ఉంది. 1996 నుంచి 2007 వరకు మధ్య కాలంలో పాకిస్థాన్ జట్టు తరపున మహమూద్ ప్రాతినిధ్యం వహించాడు. పాక్ తరపున 21 టెస్టులు, 143 వన్డేలు ఆడాడు. టెస్ట్ క్రికెట్‌లో 100 కంటే ఎక్కువ వన్డే వికెట్లు తీయడంతో పాటు మూడు సెంచరీలు చేశాడు. 2025 టెస్ట్ ఛాంపియన్ షిప్ లో భాగంగా అక్టోబర్ లో పాకిస్థాన్ తమ తొలి సిరీస్ సౌతాఫ్రికాతో ఆడనుంది. మహమూద్ కోచ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జరగనున్న తొలి సిరీస్ ఇదే. పాకిస్తాన్ 2023-25 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో ఘోరంగా ఆడింది. పాయింట్ల పట్టికలో 9 వ స్థానంలో నిలిచింది. ఐదు విజయాలు సాధించిన పాక్.. తొమ్మిది ఓటములతో 27.98 పాయింట్ల శాతాన్ని సాధించారు. 2023-24 మధ్య వరుసగా ఆరు టెస్ట్ పరాజయాలు ఉన్నాయి.

# 'మిస్టర్ కూల్' ట్యాగ్‌పై ట్రేడ్ మార్క్ రిజిస్టర్ చేసుకున్న ధోనీ



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా మాజీ కెప్టెన్.. ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ సారధి మహేంద్ర సింగ్ ధోనీ తన ఐకానిక్ ట్యాగ్ 'కెప్టెన్ కూల్' ట్రేడ్‌మార్క్‌ను రిజిస్టర్ చేసుకున్నారు. రిపోర్ట్స్ ప్రకారం ఈ టీమిండియా మాజీ నాయకుడు జూన్ 5, 2023న జార?ండ్‌లో ట్రేడ్‌మార్క్‌ను దాఖలు చేశాడు. దరఖాస్తు సమాచార చిత్రం సోషల్ మీడియాలో కనిపించడంతో వైరల్ గా మారుతుంది. వైరల్ అయిన పోస్ట్ ప్రకారం, భారత మాజీ కెప్టెన్ జూన్ 5న రితి స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా టైటిల్ కోసం ట్రేడ్‌మార్క్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు.ట్రేడ్ మార్క్స్ రిజిస్ట్రీ పోర్టల్ ప్రకారం.. ఈ ట్రేడ్‌మార్క్ జూన్ 16, 2025న అధికారిక ట్రేడ్‌మార్క్ జర్నల్‌లో ప్రచురించబడింది. "ట్రేడ్‌మార్క్ చట్ట రంగంలో ఇటీవలి పరిణామాన్ని పంచుకోవడం ఆనందంగా ఉంది. ఇది వ్యక్తిత్వ హక్కులకు సంబంధించినది". అని ధోని న్యాయవాది మాన్సి అగర్వాల్ అన్నారు. ట్రేడ్‌మార్క్ కలిగి ఉండటం వలన క్రీడాకారులు తమ పేరు, లోగో లేదా బ్రాండ్‌ను రక్షించుకోవడానికి చట్టపరమైన అధికారం కలిగి ఉంటారు. ట్రేడ్‌మార్క్‌తో అనుమతి లేకుండా మరొకరు తమ గుర్తింపును ఉపయోగించడానికి ప్రయత్నిస్తే చట్టపరమైన చర్య తీసుకోవడం సులభం అవుతుంది.ఒక ఆటగాడు అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించగానే క్రేజ్, ఫాలోయింగ్ తగ్గిపోవడం సహజం. కానీ భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ విషయంలో దీనికి భిన్నం. ఈ స్టార్ ఆటగాడికి ఆటకు గుడ్ బై చెప్పిన తర్వాత క్రేజ్ ఆకాశాన్ని దాటేసింది. ఇంత అభిమానానికి కారణం ఐపీఎల్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఐపీఎల్ లో చెన్నైకు ప్రాతినిధ్యం వహిస్తున్న ధోనీ కెప్టెన్ గా జట్టును 5 సార్లు ఛాంపియన్ గా నిలిపాడు. తన కూల్ కెప్టెన్ తో టీమిండియాకు టీ20, వన్డే వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్స్ అందించాడు. దీంతో ఫ్యాన్స్ ధోనీని ముద్దుగా కెప్టెన్ కూల్ గా పిలుచుకుంటారు. 43 ఏళ్ళ ధోనీ ప్రస్తుతం ఇటీవలే ఐపీఎల్ 2025 ముగించుకున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ తో తన అనుబంధాన్ని కొనసాగిస్తున్నాడు. గత రెండు సీజన్ లో చివర్లో వచ్చి మెరుపులు మెరిపిస్తూ ఫ్యాన్స్ కు ఖుషీ చేస్తున్నాడు. 2023 ఐపీఎల్ తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీ బాధ్యతల నుండి వైదొలిగిన ధోనీ 2025 ఐపీఎల్ లో గైక్వాడ్ గాయంతో మరోసారి కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. 2026 ఐపీఎల్ సీజన్ లో ఆడతాడా లేదా అనే విషయంలో ధోనీ ఇంకా ఎలాంటి నిర్ణయం అధికారికంగా ప్రకటించలేదు.

# బీచ్ రిసార్ట్‌లో హీరోయిన్ విలాసాలు



నేహా మాలిక్ కేన్స్ 2025 రెడ్ కార్పెట్ వస్త్రధారణ

వేడెక్కించే ఫోటోషూట్లతో నిరంతరం అందరి దృష్టి తనవైపు ఉండేలా చూసుకోవడంలో అవ్ నీత్ చాణక్యం మెచ్చదగినదే. కానీ ఈ భామ ఇటీవల హద్దు మీరుతోంది. టూమచ్ గా గ్లామర్ ని ఆరబోసేందుకు ఉత్సాహపడుతోంది. తాజాగా అవ్ నీత్ గ్లామరస్ ఫోటోషూట్ ఒకటి ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. బికినీ బీచ్ లో ఒక అందమైన రిసార్ట్ లో అవ్ నీత్ ఫుల్ గా చిల్ చేస్తోంది. ఇందులో స్విమ్మింగ్ పూల్ సహా ప్రతిదీ ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. అక్కడే జాగింగ్.. జిమ్.. స్విమ్మింగ్ సహా సకలసౌకర్యాలు అవ్ నీత్ కి అందుబాటులో ఉన్నాయని అర్ధమవుతోంది. అవనీత్ కౌర్ బుల్లితెరపై కెరీర్ ప్రారంభించి, అటుపై సినీరంగంలో ప్రవేశించింది. కౌర్ మర్దానీలో మీరా పాత్రతో టికు వెడ్స్ షేరులో టికు పాత్రలతో పాపులరైంది. చంద్ర నందినిలో చారుమతి, అలాద్దీన్‌లో యాస్మిన్ - నామ్ తో సునా హెూగా చిత్రాల్లో పాత్రలతో ఆకట్టుకుంది. కౌర్ 2010లో జీటీవీ డ్యాన్స్ షో %-%డాన్స్ ఇండియా డాన్స్-లిటిల్ మాస్టర్స్%-%తో తన వృత్తిని ప్రారంభించింది. అవ్ నీత్ సెమీ-ఫైనల్‌కు ముందే ఎలిమినేట్ అయింది. ఆ తర్వాత డ్యాన్స్ కే సూపర్‌స్టార్స్‌లో పాల్గొంది. ఈ వేదికలో ఆమె %-%డ్యాన్స్ ఛాలెంజర్స్%-% బృందంలో చేరింది. కౌర్ 2012లో లైఫ్ ఓకే మేరీ మాతో తన నటనా రంగ ప్రవేశం చేసింది. ఇందులో ఆమె జిల్మిల్ పాత్రను పోషించింది. ఆ తర్వాత సాబ్ టీవీలో తేధే హై పర్ తేరే మేరే హైన్‌లో నటించింది. 2012లో, కలర్స్ టీవీ సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షో ఝలక్ దిఖ్లా జాలో పాల్గొంది, అక్కడ ఆమె దర్శీల్ సఫారీతో పోటీ పడింది. ఈ షోలో కనిపించిన అతి పిన్న వయస్కురాలు అవ్ నీత్. స్వతహాగానే క్రేజీ షోలలో చూసిన ప్రజలు తనను అభిమానించడం ప్రారంభించారు. అటుపై కౌర్ లైఫ్ ఓకే లో సావిత్రి - ఏక్ ప్రేమ్ కహానీలో నటించింది. అందులో రాజకుమారి దమయంతి పాత్ర పోషించింది. ఆగస్ట్ 2013లో కౌర్ జీ టీవీ %-%ఏక్ ముత్తి ఆస్మాన్%-%లో పాఖీ పాత్ర పోషించింది. కౌర్ 2014లో ప్రదీప్ సర్కార్ %-%మర్దాని%-%తో తన సినీ జీవితాన్ని ప్రారంభించింది. అటుపై వరుస చిత్రాల్లో నటిస్తోంది. ఆమె సన్నీ సింగ్ సరసన లవ్ కి అరేంజ్డ్ మ్యారేజ్‌లో కూడా నటించింది.





నభా నటేష్ అందం, స్టైల్ మరియు మనోజ్ఞతను కొల్లగొట్టింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com